



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం
RNI Number
TELTEL/2023/85680



రిపోర్టర్లు కావలెను
తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.
మన దునియా
ఇంకెందుకు ఆలస్యం...
9490056011,9603969335



సంపుటి : 3 | సంచిక : 273 | మే 31 ఆదివారం 2026 | పేజీలు : 8 | వెల రూ. 4.00/-


# నామ్ చోటా... కాం బడా..!





## కూలి ముసుగులో.. గంజాయి దందా

- ఎలికట్ట చౌరస్తాలో వాహనాల పోలీసుల తనిఖీ..
- నిందితుడు అరెస్ట్ రిమాండ్ కు తరలింపు
- చోటుకుమార్ ...ఫ్రమ్.. బీహార్..
- వివరాలను వెల్లడించిన షాద్ నగర్ పోలీసులు..

### ఇకపై డ్రగ్స్ ఫ్రీ షాద్ నగర్..!




**మన దునియా,షాద్‌నగర్:మే 30**

కూలీ ముసుగులో గంజాయి దందాకు పాల్పడుతున్న అమ్ముతున్నా నిందితుడు చోటుకుమార్ ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. ఈ మేరకు ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ షాద్‌నగర్ పోలీస్ స్టేషన్ ప్రెస్ నోట్ ద్వారా విలేకరులకు వివరాలను వెల్లడించారు.

**మాదక ద్రవ్యాల నియంత్రణకు చేపడుతున్న ప్రత్యేక చర్యలలో...**

ఫ్యూచర్ సిటీ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని షాద్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో మాదక ద్రవ్యాల నియంత్రణకు చేపడుతున్న ప్రత్యేక చర్యలలో భాగంగా, కె. సీతారాం, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, షాద్‌నగర్ వారి ఆదేశాల మేరకు 29న సాయంత్రం సుమారు 7 గంటల సమయంలో షాద్‌నగర్ పోలీస్ స్టేషన్ సబ్-ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ ఆర్. ప్రణయ్ కుమార్ తమ సిబ్బందితో కలిసి షాద్ నగర్ ఎలికట్ట చౌరస్తా వద్ద వాహన తనిఖీలు నిర్వహిస్తున్నా సందర్భంలో ఒక వ్యక్తి పోలీసులను గమనించారు. అనుమానాస్పదంగా పారిపోవడానికి ప్రయత్నించగా, పోలీసు సిబ్బంది అతడిని అదుపులోకి తీసుకొని విచారించారు. అతని వద్ద ఉన్న నీలి రంగు కవర్‌ను తనిఖీ చేయగా అందులో గంజాయి ఉన్నట్లు గుర్తించారు. అనుమానాస్పదంగా కనిపించిన యువకుడు పోలీసులను చూసి పారిపోవడానికి ప్రయత్నించాడు. వెంటనే పోలీస్ సిబ్బంది అతనికి పట్టుకొని విచారించగా పలు విషయాలు బయటపడ్డాయి.

కూలీ పనులు చేసుకుంటూ..

అతని పేరు చోటు కుమార్,

(మిగతా 2వ పేజీలో..)

## భారత్ పర్యటనలో ట్రంప్ కుమార్తె!

**మన దునియా న్యూఢిల్లీ:మే 30**

అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ కుమార్తె టిఫానీ ట్రంప్ వ్యక్తిగత పర్యటన నిమిత్తం భారత్‌కు వచ్చారు. శుక్రవారం భారత్ చేరుకున్న ఆమె, ఢిల్లీలోని అక్షర్‌ధామ్ ఆలయాన్ని సందర్శిం చి,అందుకు సంబంధిం చిన చిత్రాలను సోషల్ మీడియాలో పంచుకున్నారు.

(మిగతా 2వ పేజీలో..)




## జూన్ 3న ముఖ్యమంత్రిగా డీకే శివకుమార్, ప్రమాణ స్వీకారం!

**మన దునియా,హైదరాబాద్:మే 30**



కర్ణాటక రాజకీయాల్లో గత కొంతకాలంగా సాగుతున్న రాజకీయ ఎత్తులకు ఎట్టకేలకు తెరపడింది. సీనియర్ కాంగ్రెస్ నేత డీకే శివకుమార్, కర్ణాటక 25వ ముఖ్యమంత్రిగా వచ్చే

(మిగతా 2వ పేజీలో..)

## నాలుగు సార్లు రైతుబంధు ఎగ్గొట్టారు: కేటీఆర్

- ముషీరాబాద్ బీఆర్ఎస్ మెంబర్‌షిప్ డ్రైవ్‌లో పాల్గొన్న కేటీఆర్
- గ్రామాల్లో జనాలు కాంగ్రెస్ ను దారుణంగా తిడుతున్నారని వ్యాఖ్య
- కరెంటు కూడా సరిగా ఇవ్వడం లేదని విమర్శ



తెలంగాణలో అధికార, ప్రతిపక్షాల మధ్య రాజకీయ సెగలు మరింత రాజుకున్నాయి. ముషీరాబాద్ నియోజకవర్గంలో నిర్వహించిన బీఆర్ఎస్ మెంబర్‌షిప్ డ్రైవ్‌లో ఆ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ పాల్గొని, కాంగ్రెస్ ప్రభుత్వంపై

(మిగతా 2వ పేజీలో..)

## మోటార్లకు మీటర్లు... బీఆర్ఎస్ కు సవాల్ విసిరిన రేవంత్ రెడ్డి

- వ్యవసాయ మోటార్లకు మీటర్లు పెడితే ఎన్నికల్లో పోటీ చేయబోమని సవాల్
- మీటర్లు పెట్టకపోతే బీఆర్ఎస్ పోటీ నుంచి తప్పుకుంటుందా అని ప్రశ్న
- హరీశ్ రావు ఏ పార్టీలో ఉంటారో ఆయనకే తెలియదని రేవంత్ విమర్శ
- రైతులకు నాణ్యమైన విద్యుత్ కోసమే 'రైతు డిస్కం' అని స్పష్టత
- వడ్లు కొనకపోతే బీజేపీ నేతల ఇళ్ల ముందు నిరసనలని హెచ్చరిక

తెలంగాణలో వ్యవసాయ

(మిగతా 2వ పేజీలో..)



మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

## జూన్ 3న ముఖ్యమంత్రిగా డీకే శివకుమార్, ప్రమాణ స్వీకారం!

(మొదటి పేజీ తరువాయి)

నెల జూన్ 3వ తేదీన బెంగళూరులో ప్రమాణ స్వీకారం చేయనున్నారు. కర్ణాటక సీఎం పదవికి సిద్ధ రామయ్య రాజీనామా చేసిన సంగతి పాఠకులకు తెలిసింది, పవర్ షేరింగ్ ఒప్పందంలో భాగంగా హై కమాండ్ ఆదేశాల మేరకు ఆయన ముఖ్యమంత్రి పదవి నుంచి వైదొలిగారు. గవర్నర్ కూడా సిద్ధరామయ్య రాజీనామాను ఆమోదించారు.దీంతో డీకే శివకుమా ర్, సీఎం పగ్గాలు చేపట్టేందుకు లైన్ క్లియర్ అయింది, బెంగళూరులోని రాజ్ భవన్ గ్లాస్ హౌస్‌లో ఈ ప్రమాణ స్వీకార కార్యక్రమం ఎంతో ఘనంగా జరగనుంది. ఈ వేడుకకు కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలు, కాం గ్రెస్ ప్రజాప్రతినిధులు, అలాగే రాష్ట్రం నలు మూలల నుండి భారీ సంఖ్యలో పార్టీ కార్య కర్తలు, అభిమానులు హాజరుకానున్నారు.

## భారత్ పర్యటనలో ట్రంప్ కుమార్తె!

(మొదటి పేజీ తరువాయి)

పర్యటనలో భాగంగా ఆదివారం టిఫానీ ట్రంప్, ఆగ్రాకు వెళ్లను న్నారు. ప్రపంచంలోని అద్భుత కట్టడాల్లో ఒకటైన తాజ్ మహల్ ను సందర్శించనున్నారు. అక్కడ నుంచి ఆమె రాజస్థాన్ లోని జైసల్మేర్ లో కూడా పర్యటించనున్నట్లు తెలుస్తుంది, ఇది ఆమె వ్యక్తిగత పర్యటన అయినప్పటికీ ముం దు జాగ్రత్త చర్యలో భాగంగా అధికారులు కట్టుదిట్టమైన భద్రత ఏర్పాట్లు చేశారు. కాగా టిఫానీ, భారత కు రావడం ఇది తొలి సారి కాదు 2018లో అమెరికా అధ్యక్షుడిగా ట్రంప్ , భారత్ లో అధికారికంగా పర్య టించారు. అప్పుడు తండ్రితో పాటు టీఫాని ట్రంపు, కూడా ఇక్క డికి వచ్చారు. ఈమె ట్రంపు రెండో భార్య కుమార్తె.

## నాలుగు సార్లు రైతుబంధు ఎగ్గొట్టారు: కేటీఆర్

(మొదటి పేజీ తరువాయి)

తనదైన శైలిలో విమర్శల జడివాన కురిపించారు.ఎన్నికల ముందు కాంగ్రెస్ నేతలు మాట్లాడిన మాటలను గుర్తుచేస్తూ కేటీఆర్ ఘాటు వ్యాఖ్యలు చేశారు. "కాంగ్రెస్ వస్తే రైతుబంధు నిలిచిపోతుందని గతంలో కేసీఆర్ చెబితే.. 'మేమేమన్నా దీవానాగాళ్లమా.. మాకు ధిమాక్ లేదా' అని ఒకాయన మాట్లాడారు. మరి ఇవాళ కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి రెండున్నరేళ్లు దాటుతున్నా, ఇప్పటికే నాలుగుసార్లు రైతుబంధును ఎగ్గొట్టారు. మరి ఇప్పుడు నిన్ను దీవానాగాడు అంటే తప్పా? ధిమాక్ లేనోడు అంటే తప్పా?" అంటూ కేటీఆర్ ప్రశ్నించారు. ప్రస్తుతం గ్రామాల్లో ప్రజలు తాను తిట్టిన తిట్ల కంటే ఎక్కువగా కాంగ్రెస్ నేతలను తిడుతున్నారని, ఎక్కడైనా దొరికితే తన్నేలా ఉన్నారని ఎద్దేవా చేశారు.రాష్ట్రంలో వడ్లు కొనడం లేదని, యూరియా ఇవ్వడం లేదని మండిపడ్డారు. రైతులు కష్టపడి పంట పండిద్దామంటే అటు రైతుబంధు వేయడం లేదని, ఇటు కరెంట్ కూడా సరిగ్గా ఇవ్వడం లేదని, గ్రామాల్లో రైతులు చెప్పలేని గోస పడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గత ఎన్నికల్లో పొరపాటున కాంగ్రెస్ పార్టీకి ఓటేసిన జిల్లాల ప్రజలంతా ఇవాళ తిరుగుబాటు మూడ్‌లో ఉన్నారని కేటీఆర్ స్పష్టం చేశారు. మళ్లీ ఎన్నికలు ఎప్పుడు వస్తాయా.. ఈ కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ఎప్పుడెప్పుడు తరిమికొడదామా అని ప్రజలు ఎదురుచూస్తున్నారని పేర్కొన్నారు.



## మోటార్లకు మీటర్లు... బీఆర్ఎస్ కు సవాల్ విసిరిన రేవంత్ రెడ్డి

(మొదటి పేజీ తరువాయి)

మోటార్లకు మీటర్లు పెట్టేందుకే 'రైతు డిస్కం' ఏర్పాటు చేస్తున్నారంటూ ప్రతిపక్ష బీఆర్ఎస్ చేస్తున్న ఆరోపణలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీవ్రంగా స్పందించారు. ఈ ఆరోపణలను ఖండిస్తూ, బీఆర్ఎస్‌కు సంచలన సవాల్ విసిరారు. తమ ప్రభుత్వం మోటార్లకు మీటర్లు బిగించినా, ఉచిత విద్యుత్ పథకాన్ని రద్దు చేసినా రాబోయే ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ పోటీ చేయబోదని ఆయన స్పష్టం చేశారు. అదే సమయంలో, తాము మీటర్లు పెట్టకుండా ఉచిత విద్యుత్‌ను విజయవంతంగా కొనసాగిస్తే, బీఆర్ఎస్ పార్టీ ఎన్నికల బరి నుంచి తప్పుకుంటుందా? అని నిలదీశారు.'రైతు డిస్కం' ఏర్పాటు వెనుక ఉన్న అసలు ఉద్దేశాన్ని రేవంత్ రెడ్డి వివరించారు. రైతులకు 24 గంటల పాటు నాణ్యమైన, అంతరాయం లేని ఉచిత విద్యుత్ అందించడంతో పాటు, జవాబుదారీతనం పెంచడమే దీని లక్ష్యమని తెలిపారు. దేశంలోనే ఇలాంటి ఏర్పాటు చేయడం ఇదే తొలిసారని ఆయన పేర్కొన్నారు. బ్లాక్‌మెయిల్ చేయడం బీఆర్ఎస్ నేతలకు అలవాటుగా మారిందని, ఎలాంటి ప్రతిపాదన లేకుండానే పచ్చి అబద్ధాలు మాట్లాడుతున్నారని ధ్వజమెత్తారు.ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేత హరీశ్ రావుపై రేవంత్ రెడ్డి ఘాటు వ్యాఖ్యలు చేశారు. హరీశ్ రావు ఎవరెవరితో మాట్లాడుతున్నారో తన దగ్గర పూర్తి సమాచారం ఉందని, వచ్చే ఎన్నికల నాటికి ఆయన ఏ పార్టీలో ఉంటారో ఆయనకే తెలియదని ఎద్దేవా చేశారు. బీఆర్ఎస్‌లోనే ఉంటానని కేసీఆర్‌పై ఒట్టేసి చెప్పాలని సవాల్ విసిరారు. రానున్న ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ కలిసే పోటీ చేస్తాయని జోస్యం చెప్పారు.ధాన్యం కొనుగోలు అంశాన్ని కూడా ప్రస్తావించిన సీఎం, మద్దతు ధర ప్రకటించిన కేంద్రమే వడ్లు కొనాలని, లేదంటే జూన్ 15 తర్వాత బీజేపీ నేతల ఇళ్ల ముందు వడ్ల కుప్పలు పోస్తామని హెచ్చరించారు. గత ప్రభుత్వ హయాంలోని విద్యుత్, కాళేశ్వరం అక్రమాలపై సీబీఐకి ఫిర్యాదు చేశామని, దీనిపై కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి స్పందించాలని డిమాండ్ చేశారు. తాను 2034 వరకు తెలంగాణ రాజకీయాల్లోనే ఉంటానని, 2029లో కూడా కాంగ్రెస్ పార్టీయే గెలుస్తుందని రేవంత్ రెడ్డి ధీమా వ్యక్తం చేశారు.

## నామ్ చోటా... కాం బడా..!

(మొదటి పేజీ తరువాయి)

తండ్రి విష్ణు దేవ్ సహాని, వయస్సు సుమారు 21 సంవత్సరాలు,కూలీ పని చేస్తుండే వాడని పోలీసులు తెలిపారు. ప్రస్తుతం ఎలికట్ట గ్రామంలో నిందితుడు నివసిస్తున్నట్లు వివరాలను సేకరించారు.నిండుతుడు బీహార్ వాసి పోలీసులు గుర్తించారు. రెండు నెలల క్రితం బీహార్ నుంచి తెలంగాణకు.. బీహార్ రాష్ట్రము దమ్‌గారా పూర్వ్ గ్రామం, మొగలియా పురందహా పంచాయతీ, పూర్ణియా జిల్లా, అని పోలీస్ లు తెలిపారు.నిందితుడు బ్రతుకుదెరువు, కుటుంబ పోషణ నిమిత్తం సుమారు రెండు నెలల క్రితం బీహార్ రాష్ట్రం నుండి తెలంగాణకు వలస వచ్చి, ఎలికట్ట గ్రామంలో నివసిస్తూ కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు. బీహార్‌లో ఉన్నప్పటి నుంచే గంజాయి సేవించే అలవాటు ఉన్న అతనికి, ఎలికట్ట గ్రామంలో నివసిస్తున్న (స్వస్థలం బీహార్ రాష్ట్రం)కి చెందిన నీరజ్ కుమార్ అనే వ్యక్తితో పరిచయం ఏర్పడింది. నీరజ్ కుమార్ అక్రమంగా గంజాయి వ్యాపారం చేస్తున్నాడని తెలుసుకున్న నిందితుడు, అతని వద్ద నుండి తక్కువ ధరకే గంజాయిని కొనుగోలు చేసి, ఎలికట్ట గ్రామ పరిసర ప్రాంతాలలో తో పాటు షాద్‌నగర్ పరిధిలోని ఇతర కూలీలు, గంజాయి వ్యసనపరులకు విక్రయిస్తున్నట్లు విచారణలో వెల్లడైంది.

**ఈ ఘటనపై షాద్‌నగర్ పోలీస్ స్టేషన్ లో.. కేసు నమోదు!**

ఈ ఘటనపై షాద్‌నగర్ పోలీస్ స్టేషన్‌లో పలు సెక్షన్ల కింద కేసును నమోదు చేశారు. కె. సీతారాం, ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, షాద్‌నగర్ వారి ఆదేశాల మేరకు దర్యాప్తు అధికారి ఆర్. శ్రీకాంత్, సబ్-ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, నిందితుడిని అరెస్టు చేసి గౌరవ న్యాయస్థానం ముందు హాజరుపరిచగా న్యాయమూర్తి ఆదేశాల మేరకు రిమాండ్ కు తరలించారు. గంజాయి సరఫరా మూలాలు ఈ నేరానికి సంబంధించి ఇతర వ్యక్తుల ప్రమేయంపై దర్యాప్తు కొనసాగుతోంది.ప్రజలు మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, గంజాయి లేదా ఇతర మాదక ద్రవ్యాల విక్రయం, రవాణా, నిల్వ లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే సమీప పోలీస్ స్టేషన్‌కు లేదా డయల్-112 కు సమాచారం అందించాలని షాద్ నగర్ డీసీపీ శిరీష రాఘవేంద్ర ఏసీపీ లక్ష్మీ నారాయణలు విజ్ఞప్తి చేస్తున్నారు.

## చెరువు మధ్యలో కట్ట నిర్మించి.. రూ.5,500 కోట్ల భూకబ్జా కుట్రను భగ్నం చేసిన హైడ్రా

- హైదరాబాద్ శివారులోని ముష్కిన్ చెరువు కబ్జా యత్నం భగ్నం
- చెరువు మధ్యలో నిర్మించిన అక్రమ కట్టను కూల్చివేసిన హైడ్రా
- రెండు నెలల నోటీసు తర్వాత రంగంలోకి దిగిన అధికారులు
- చెరువు సరిహద్దులకు కంచె వేసి పరిరక్షణ చర్యలు ప్రారంభం

హైదరాబాద్ శివారు ప్రాంతంలో భారీ భూకబ్జా యత్నాన్ని హైడ్రా (హైదరాబాద్ డిజాస్టర్ రెస్పాన్స్ అండ్ అసెట్ ప్రొటెక్షన్ ఏజెన్సీ) అధికారులు భగ్నం చేశారు. రంగారెడ్డి జిల్లా గండిపేట మండలం పరిధిలోని పుప్పాలగూడ, నార్సింగి సమీపంలో ఉన్న ముష్కిన్ చెరువును ఆక్రమించుకునేందుకు కొందరు చేసిన ప్రయత్నాలను అడ్డుకున్నారు. సుమారు రూ.5,500 కోట్ల విలువైన ప్రభుత్వ భూమిని కాపాడారు.వివరాల్లోకి వెళితే, కొందరు రియల్ ఎస్టేట్ వ్యాపారులు ముష్కిన్ చెరువుపై కన్నేశారు. పేదలతో గుడిసెలు వేయించి, భూమిని ఆక్రమించుకునేందుకు ప్రయత్నించారు. గ్రామ రికార్డుల ప్రకారం 59.11 ఎకరాల విస్తీర్ణం ఉన్న ఈ చెరువు మధ్యలో ఏకంగా మట్టితో కట్ట నిర్మించి, 34 ఎకరాలకు పైగా భూమిని కబ్జా చేసేందుకు ప్లాన్ చేశారు.ఈ విషయంపై దృష్టి సారించిన హైడ్రా అధికారులు, ఆక్రమణదారులకు రెండు నెలల క్రితమే నోటీసులు జారీ చేశారు. అయినా వారు ఖాళీ చేయకపోవడంతో శనివారం చెరువు మధ్యలో నిర్మించిన అక్రమ కట్టను, గుడిసెలను పూర్తిగా తొలగించారు. భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా చెరువు సరిహద్దుల వెంబడి ఫెన్సింగ్ ఏర్పాటు చేసే పనులను ప్రారంభించారు. నగరంలోని చెరువులు, ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణలో భాగంగానే ఈ చర్యలు తీసుకున్నట్లు అధికారులు తెలిపారు.



# భూములు అమ్మి భార్యను చదివించాడు...

# చివరకు కన్న కొడుకుతో ఒంటరిగా మిగిలిన భర్త

**మన దునియా,బీహార్, హాజీపూర్:మే30,**

కుటుంబం కోసం, భార్య భవిష్యత్తు కోసం తన జీవితాన్నే త్యాగం చేసిన ఓ భర్త కథ ప్రస్తుతం సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారింది. బీహార్ రాష్ట్రంలోని హాజీపూర్‌లో జరిగిన ఈ ఘటన కుటుంబ బంధాలు, నమ్మకం, బాధ్యతలపై సమాజంలో మరోసారి చర్చకు దారి తీసింది. భార్య చదువుకుని మంచి స్థాయికి చేరుకోవాలని భావించిన భర్త తన పూర్వీకుల భూములను కూడా అమ్మి ఆమె చదువులకు సహాయం చేశాడు. ఎన్నో కష్టాలు పడి, రాత్రింబవళ్లు శ్రమించి ఆమెకు BPSC ద్వారా టీచర్ ఉద్యోగం వచ్చేలా అండగా నిలిచాడు. అయితే ఉద్యోగం వచ్చిన తర్వాత భార్య తన భర్తను మరియు దాదాపు 10 ఏళ్ల కుమారుడిని వదిలి మరో వ్యక్తితో వెళ్లిపోయింది. ఇటీవల హాజీపూర్‌లో ఆమెను మరో వ్యక్తితో కలిసి గుర్తించిన భర్త తీవ్ర ఆవేదన వ్యక్తం చేశాడు. ఈ ఘటనకు సంబంధించిన వీడియోలు, ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఈ సంఘటనపై ప్రజల్లో తీవ్ర చర్చ జరుగుతోంది. కుటుంబ విలువలు, బాధ్యతలు, దాంపత్య బంధాలపై పలువురు తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు.

**ప్రజలకు సందేశం:**

భార్యాభర్తల బంధం అనేది కేవలం డబ్బు, ఉద్యోగం, స్థాయి మీద




నిలబడేది కాదు... నమ్మకం, కృతజ్ఞత, బాధ్యతల మీద నిలబడుతుంది. ఒకరి విజయానికి మరొకరు జీవితాన్ని త్యాగం చేసినప్పుడు, ఆ బంధాన్ని మధ్యలో వదిలేయడం కేవలం ఒక కుటుంబానికే కాదు... సమాజ విలువలకే దెబ్బగా మారుతుంది. తల్లిదండ్రుల కష్టాలు, జీవిత భాగస్వామి చేసిన త్యాగాలు మరిచిపోవడం కన్నా దారుణం ఇంకొకటి లేదు. చదువు, ఉద్యోగం మనిషిని ఉన్నత స్థాయికి తీసుకెళ్లాలి గానీ... బంధాలను తుంచేసే స్థితికి తీసుకురాకూడదు. కుటుంబ బాధ్యతలను విస్మరించడం వల్ల చివరకు ఎక్కువగా నష్టపోయేది అమాయక పిల్లల భవిష్యత్తేనని సమాజం గుర్తించాల్సిన అవసరం ఉంది.

# జూన్ 2 నుంచి తెలంగాణ మహాలక్ష్మి లకు స్మార్ట్ కార్డులు!

**మన దునియా,హైదరాబాద్:మే30**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీ బస్సుల్లో ప్రయాణించే మహిళలకు స్మార్ట్ కార్డులు పంపిణీ చేయనున్నట్లు తెలిసింది, ప్రస్తుతం ఆధార్ కార్డు చూపించి తెలంగాణ మహాలక్ష్మి లు ఉచితంగా తమ గమ్యస్థానాలకు చేరుకుంటున్నారు. ఆధార్ కార్డు స్థానంలో కొత్తగా స్మార్ట్ కార్డుల పంపిణీ కి రంగం సిద్ధం చేస్తున్నారు. ఈ కార్డు ను రాష్ట్ర అవతరణ దినోత్సవం జూన్ 2 నుంచి అమల్లోకి తెచ్చేందుకు ప్రభుత్వం కసరత్తు చేస్తుంది. ఈ ఏడాది ఫిబ్రవరిలో అసెంబ్లీలోబడ్జెట్ సన్నాహక సమావేశం లో ఆర్థిక మంత్రి భట్టి విక్రమార్క, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఆర్టీసీ ఎండీ నాగిరెడ్డి ఈ విషయమై సమీక్షించారు. 2026- 27 రాష్ట్ర బడ్జెట్‌లో ఆర్టీసీకి నిధుల కేటా యింపు ప్రతిపాదన లను ఆర్థికశాఖ మంత్రి కి ఎండీ నాగిరెడ్డి, వివరించడంతో పాటు స్మార్ట్ కార్డుల జారీకి సంబంధించిన వ్యయం గురించి తెలిపారు. ఇందుకు ఆమోదం తెలపడంతో తొలుత జిల్లాకు ఒక మండలా న్ని పైలట్ ప్రాజెక్టుగా ఎంపిక చేయనున్నా రు. ఆ తర్వాత జిల్లా వ్యాప్తంగా అమలు చేసేందుకు చర్యలు చేపట్టనున్నారు. ఆర్టీసీలో ప్రయాణించే మహిళలకు పంపిణీ చేసే స్మార్ట్ కార్డు ఏటీఎం తరహాలో ఉండనుంది. ఆధార్ కార్డు, ఒక ఫొటో సేకరించి మహిళల ప్రాథమిక సమాచారం చిప్‌తో అనుసంధానిస్తారు. తర్వాత వారి పేర్లతో కార్డు జారీ చేస్తారు. అమల్లోకి వచ్చాక స్మార్ట్ కార్డు చూపకుం టే ఉచిత ప్రయాణా నికి అనుమతి ఉండ దు. ఇప్పటి వరకు రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 300 కోట్ల మంది మహిళలు




ఆర్టీసీ ఉచిత ప్రయాణ పథకాన్ని వినియోగిం చుకోగా.. ఈ పథకం ద్వారా మహిళలు రూ. 10 వేల కోట్ల రూపాయలు ఆదా చేశారు. ఇతర రాష్ట్రాల వారు నకిలీ ఆధార్ కార్డులతో ఈ పథకాన్ని దుర్వినియో గం చేస్తున్న ఘటన లను అరికట్టేందుకు ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది. బతుకు తెరువు కోసం పొరుగు రాష్ట్రాల నుంచి ఇక్కడికి వలస వచ్చిన వేలాది మహిళా కూలీ లు, ప్రైవేటు ఉద్యోగు లు నకిలీ ఆధార్ కార్డుల సాయంతో బస్సులో ఉచితంగా ప్రయాణిస్తున్నారు. దీని వల్ల పెద్ద మొత్తంలో ఆర్టీసీ ఆదాయానికి గండి పడుతుందని అధికారులు గుర్తించారు.

# సర్వీస్ లో ఉన్న టీచర్లకు టెట్ అర్హత తప్పనిసరి! సుప్రీంకోర్టు

**మన దునియా,హైదరాబాద్:మే 30**

దేశవ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో సర్వీసు లో ఉన్న ఉపాధ్యా యుల,ఎలిజిబులిటీ టెస్ట్ (టెట్ ) పరీక్ష పాస్ కావడం తప్పని సరి అని సుప్రీంకోర్టు, పునరుద్ఘాటించింది, ఈ పరీక్షలో ఉత్తీర్ణత గడువును 2027 ఆగస్టు 31 నుంచి 2028 ఆగస్టు 31 పొడిగించింది, జస్టిస్ దీపాంకర్ దత్తా, జస్టిస్ మన్మోహన్లతో కూడిన ధర్మాసం శుక్రవారం తీర్పు ఇచ్చింది. గతంలో తాము ఇచ్చిన చారిత్రాత్మక తీర్పును సవాల్ చేస్తూ వివిధ ఉపాధ్యాయ సంఘాలు దాఖలు చేసిన రివ్యూ పిటిషన్ల ను న్యాయ స్థానం పూర్తిగా కొట్టేసింది. అయితే ఉపాధ్యాయు ల భవిష్యత్తును, విద్యార్థుల విద్య వ్యాప్తిని దృష్టిలో ఉంచుకుని.. టెట్ పాస్ కావడానికి ఇది వరకు ఇచ్చిన రెండేళ్ల గడువును మాత్రం మూడేళ్లకు పెంచుతూ కొంత ఉపశమనం కల్పించింది. ఈ తాజా సవరణ ప్రకారం.. ఉపాధ్యా యులు టెట్ ఉత్తీర్ణత సాధించడానికి ఇదివరకు ఉన్న 2027 ఆగస్టు 31 డెడ్‌లైన్.. ఇప్పుడు 2028 ఆగస్టు 31 వరకు పొడిగించబడింది. ఈ ఒక్క మార్పు మినహా గతంలో ఇచ్చిన తీర్పు లోని మిగతా అన్ని అంశాలుయథావిధిగా అమలులో ఉంటాయ ని ధర్మాసనం స్పష్టం చేసింది. విద్యాహక్కు చట్టం రాకముందు నియమి తులై, తమ ఉద్యోగ విరమణకు ఐదేళ్లకు పైగా సర్వీసు ఉన్న ఉపాధ్యాయులు అందరూ.. ఉద్యోగం లో కొనసాగాలన్నా లేదా? పదోన్నతులు పొందాలన్నా రెండేళ్లలో టెట్ పాస్ కావాలని 2025 సెప్టెంబరు 1న సుప్రీం కోర్టు ఆదేశాలు ఇచ్చింది. ఈ నిర్ణయం దేశవ్యాప్తంగా ఉన్న ఉపాధ్యాయుల్లో తీవ్ర ఆందోళనకు దారి తీసింది. దీనిని సవాలు చేస్తూ



దాదాపు 69 ఉపాధ్యా య సంఘాలు గత ఏడాది అక్టోబరు 12న సుప్రీం కోర్టులో రివ్యూ పిటిషన్లు దాఖలు చేశాయి. వీటిపై ఈ నెల 13న సుదీర్ఘంగా వాదనలు విన్న ధర్మా సనం తీర్పును రిజర్వ్ చేసింది. తాజాగా ఆ పిటిషన్లన్నింటినీ తోసిపుచ్చుతూ.. శుక్రవారం తుది తీర్పునిచ్చింది. విద్యాహక్కు చట్టం అమల్లోకి వచ్చి 15 ఏళ్లు దాటిన తర్వాత కూడా పరీక్ష పాస్ కావ డానికి తమకు తగినం త సమయం లేదని ఉపాధ్యాయులు చెప్ప డం ఎంత మాత్రమూ సమర్థనీయం కాదని ధర్మాసనం అభిప్రాయ పడింది.

## టీజీ పాలీసెట్‌లో రాష్ట్రస్థాయి ఉత్తమ ర్యాంకు సాధించిన విద్యార్థిని అల్వియా షిఫాలీకి ఘన సన్మానం



**ఖానాపూర్ ఆర్సి మన దునియా,మే:30.**

మంచిర్యాల జిల్లా జన్నారం మండలానికి చెందిన ప్రతిభావంతురాలు అల్వియా షిఫాలీ టీజీ పాలీసెట్ ఫలితాల్లో రాష్ట్రస్థాయిలో ఉత్తమ ర్యాంకు సాధించి మండలానికి గర్వకారణంగా నిలిచింది. ఈ సందర్భంగా బీఆర్ఎస్ యువ నాయకులు ఆమెను ఘనంగా సన్మానించి అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, అల్వియా షిఫాలీ సాధించిన విజయం ఆమె కృషి, పట్టుదల, క్రమశిక్షణకు నిదర్శనమని పేర్కొన్నారు. గ్రామీణ ప్రాంతానికి చెందిన విద్యార్థిని రాష్ట్రస్థాయిలో ప్రతిభ కనబరచడం అభినందనీయమని, ఆమె విజయంతో ఇతర విద్యార్థులకు స్ఫూర్తిగా నిలిచిందన్నారు. లాగే భవిష్యత్తులో ఆమె మరిన్ని ఉన్నత లక్ష్యాలను చేరుకొని కుటుంబానికి, మండలానికి, జిల్లాకు మంచి పేరు తీసుకురావాలని ఆకాంక్షించారు. విద్యార్థుల విజయాల్లో తల్లిదండ్రుల పాత్ర ఎంతో కీలకమని పేర్కొంటూ, అల్వియా షిఫాలీ సాధించిన విజయానికి వెన్నుదన్నుగా నిలిచిన ఆమె తండ్రి హైమత్ కృషిని ప్రత్యేకంగా అభినందించారు. విద్యార్థులు లక్ష్యసాధన కోసం నిరంతరం శ్రమించి విద్యారంగంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని నాయకులు సూచించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ యువ నాయకులు ప్రేమ్ సాగర్, దూమల్ల ఎల్లయ్య, ఐలవేణి రవి, కొండకూరి ప్రశాంత్, కొండపల్లి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## త్వరలో 5 వేల పోలీసు ఉద్యోగాల భర్తీకి నోటిఫికేషన్!

**మన దునియా,హైదరాబాద్:మే 30**

తెలంగాణ ప్రభుత్వం రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు శుభవార్త చెప్పనుంది. రాష్ట్ర పోలీసు శాఖను బలో పేతం చేసే విధంగా దాదాపు 5వేల పోలీసు పోస్టుల భర్తీకి రంగం సిద్ధం చేస్తున్న ట్లు తెలుస్తుంది, దీనికి సంబంధించిన ప్రతిపా దనలు పోలీసు శాఖ నుంచి ఆర్థికశాఖ కు చేరినట్లు సమాచారం. తెలంగాణ పోలీసు శాఖలో 19వేలకుపైగా



పోలీసు పోస్టులు ఖాళీగా ఉన్నాయి. దశల వారీగా పోస్టు లను భర్తీ చేయాలని ప్రభుత్వం భావిస్తున్న ట్లు తెలి సింది. ఈ క్రమంలోనే ముందుగా 5వేల పోస్టులను భర్తీ చేసేందుకు సిద్ధమైన ట్లు సమాచారం. మిగిలిన 14వేల ఖాళీలను ఆర్థిక శాఖ నుంచి క్లియరెన్స్ రాగానే భర్తీకి చర్యలు తీసు కోవాలని, ప్రభు త్వం భావిస్తుంది...పోలీసుశాఖలో ఇటీవల ప్రతి ఏడాది సుమారు 2వేల మందికిపైగా వివిధ హోదాల్లోని పోలీసులు రిటైర్ అవుతున్నారు. దీంతో ఉన్నవారిపై పనిభారం అధికమవు తోంది. ఈ క్రమంలో రిక్రూట్మెంట్ ప్రక్రియను వేగవంతం చేయను న్నట్లు తెలుస్తోంది. ఈసారి చేపట్టబోయే పోలీసు రిక్రూట్మెంట్ లో ఎంపికైన వారిలో అత్యధికులను దేశాని కి సవాలుగా మారిన సైబర్ నేరాలు, మత్తు మందుల కట్టడికి సంబంధించిన విభాగాల్లో వాడుకోవా లని సీఎం రేవంత్ రెడ్డి పోలీసు ఉన్నతాధికా రులను ఆదేశించినట్లు సమాచారం.

## బిఆర్ఎస్ నేత బాల్క సుమన్ అరెస్ట్!

**మన దునియా,హైదరాబాద్:మే 30**

తెలంగాణ రాజకీయా ల్లో మరో కీలక పరిణా మం చోటుచేసుకుంది. ఇటీవల వివాదాస్పద వ్యాఖ్యలు చేసిన బిఆర్ఎస్ కీలక నేత బాల్కసుమన్ ను పోలీసులు అరెస్టు చేశారు. మూడు రోజు ల క్రితం సింగరేణిపై చేసిన అనుచిత వ్యాఖ్యల నేపథ్యంలో శనివారం ఉదయం పోలీసులు ఆయనను అదుపులోకి తీసుకు న్నారు. ప్రస్తుతం పోలీ సులు బాల్క సుమన్ ను హైదరాబాద్‌లోని నాంపల్లి కోర్టులో ప్రవేశ పెట్టనున్నారు. ఇటీవల సింగరేణి జీఎం



కార్యాలయాన్ని తగలబెట్టాలంటూ బాల్క సుమన్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. అంతేకాకుండా, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతి రేకంగా కార్యకర్తలం దరూ మిలిటెంట్ తరహాలో ఉధృత పోరాటాలు చేయాలని ఆయన పిలుపుని చ్చారు. శాంతిభద్రతలకు విఘాతం కలిగించేలా, ప్రభుత్వ ఆస్తులను ధ్వంసం చేయాలనే ఉద్దేశంతో ఈ వ్యాఖ్య లు ఉన్నాయంటూ నమోదైన కేసుల ఆధా రంగానే పోలీసులు ఈ రోజు ఆయనను అదు పులోకి తీసుకున్నారు. బాల్క సుమన్ అరెస్ట్ వార్తతో నాంపల్లి కోర్టు పరిసరాల్లో పోలీసుల బందోబస్తును భారీగా పెంచారు. మరోవైపు తన అరెస్ట్ వార్తలను మాత్రం బాల్క సుమన్ ఖండించారు. తాను తెలంగాణ భవన్‌లోనే ఉన్నానని, అరెస్టు చేస్తే చట్టపరంగా ఎదుర్కొంటానని తెలిపారు.

మన దునియా
మన అక్షరం – మన ప్రపంచం

# జూన్ 1 నుంచి అమల్లోకి కొత్త రూల్స్!

**మన దునియా న్యూఢిల్లీ:మే 30**




మే నెల ముగింపుకు వచ్చేసింది, మరో రెండు రోజుల్లో జూన్ నెల ప్రారంభం కానుంది, అయితే జూన్ 1వ తేదీ నుండి దేశవ్యాప్తంగా అనేక కీలక కొత్త నిబంధనలు అమల్లోకి రానున్నాయి,దేశ ప్రజలను ప్రభావితం చేసే అనేక మార్పులు అమల్లోకి వస్తాయి. ఆర్థికపరంగా, ఇతర విషయాల్లో అనేక కొత్త మార్పులు చోటుచేసుకుంటాయి. ఇక బ్యాంక్ సెలవుల తో పాటు... నెల మారుతుందంటే.. ఎల్పీజీ గ్యాస్ ధరల్లో సవరణలు జరుగుతాయి. ప్రతీ నెలా ఒకటో తేదీన చమురు కంపెనీలు కొత్త గ్యాస్ ధరలను ప్రకటిస్తాయి. గత మూడు నెలలుగా ధరలను పెంచగా.. ఈ సారి గ్యాస్ ధరలు ఎలా ఉంటాయనేది, చర్చనీయాంశంగా మారింది. ఈ సారి కూడా పెంచుతారా? లేదా?స్థిరంగా ఉంచు తారా అనేది హాట్ టాపిక్‌గా మారింది.జూన్ 1వ తేదీ నుంచి ప్రముఖ ప్రైవేట్ బ్యాంక్ అయిన హెచ్‌డీఎఫ్‌సీ కొన్ని అకౌంట్ల మెయింటైన్ రూల్స్ మార్చుతోంది. అందులో భాగంగా నోట్లు, కాయిన్స్ డిపాజిట్ల మీద చార్జీలు విధించనుంది. నోట్స్ డిపాజిట్‌పై 4 శాతం, కాయిన్ డిపాజిట్లపై 5 శాతం ఛార్జీలు విధించనుంది. అలాగే రూ.20 నోట్లు రూ.10 వేలు దాటకూ డదు. ఇక కాయిన్స్ డిపాజిట్ రూ.5 వేలు దాటకూడదు.లిమిట్ దాటితే హెచ్‌డీఎఫ్‌సీ బ్యాంక్ 2 శాతం అదనంగా ఛార్జీ విధించనుంది. ఇక జూన్ 1 నుంచి సోలార్ ప్యానెళ్ల నిబంధనల్లో కేంద్రం మార్పులు చేసింది. ఇక నుంచి ప్రభుత్వం ఆమోదించిన సోలార్ ప్యానెళ్లు మాత్రమే వాడాలి. అప్పుడు మాత్రమే ప్రభుత్వ సబ్సిడీ అందుతుంది. దీని వల్ల జూన్ నుంచి సోలార్ ప్యానెళ్ల ధర లు పెరిగే అవకాశ ముందని తెలుస్తోంది.

# ప్రజల భాగస్వామ్యంతో ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకుందాం

**జిల్లా విద్యాశాఖ అధికారి గిరిరాజ్**

**మన దునియా,నయీమ్ నగర్: మే 30**



నయీమ్ నగర్ : ప్రజల భాగస్వామ్యంతోనే ప్రభుత్వ పాఠశాలలను కాపాడుకోవచ్చు అన్నారు జిల్లా విద్యాశాఖ అధికారి గిరిరాజ్. బడిబాట కార్యక్రమంలో భాగంగా 53వ డివిజన్ సమ్మయ్య నగర్ లో శనివారం నాడు సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్, ప్రేరణ విద్యా వికాస సంస్థ, స్త్రీ శక్తి మహిళా గ్రూప్ ఆధ్వర్యంలో జరిగిన సమ్మయ్య నగర్ ప్రభుత్వ ప్రాథమిక పాఠశాల పునః ప్రారంభ సన్నాహక సమావేశంలో భాగంగా బడి ఆవరణ క్లీనింగ్, తల్లిదండ్రులను, కమ్యూనిటీని సమాయత్తం చేయడం, స్థానిక దాతలను కలుసుకొని వారి సహకారం కోరడం కార్యక్రమానికి హాజరైన జిల్లా విద్యాశాఖ అధికారి గిరిరాజు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలలకు చేయూతను అందించడానికి వివిధ స్వచ్ఛంద సంస్థలు ముందుకు రావడం ఆహ్వానించదగ్గ విషయం అన్నారు. ప్రభుత్వం కూడా అనేక వసతులు ఏర్పాటు చేస్తూ ఉచిత పాఠ్యపుస్తకాలు, డ్రస్సులు అందిస్తూ మధ్యాహ్న భోజనంతోపాటు ఈ సంవత్సరం ఉదయం టిఫిన్ కూడా ఏర్పాటు చేస్తుంది కావున తల్లిదండ్రులు తమ పిల్లలను ప్రభుత్వ పాఠశాలలకు పంపించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో సెక్టోరియల్ అధికారులు మహేష్, మన్ మోహన్,ప్రధానోపాధ్యాయురాలు లలిత. సీనియర్ సిటిజన్స్ అసోసియేషన్ అధ్యక్షులు దామెర నర్సయ్య, కార్యదర్శి తేరాల యుగేందర్, ప్రేరణ విద్యా వికాస సంస్థ అధ్యక్షులు పెల్లి ఉపేందర్ రెడ్డి, రాష్ట్రపతి అవార్డు గ్రహీత పరికిపండ్ల వేణు,సిఐటియు నాయకులు చుక్కయ్య,నర్సింగ రావు, బూర రామచందర్, తౌటం మనోహరస్వామి, ఆర్తి సంపత్ కుమార్, పూర్ణచంద్రరావు, రాజేందర్, బౌరిశెట్టి వెంకటేశ్వర్లు, మహిళా సభ్యులు లావణ్య, కరిష్మా, నాగమణి, అలీషా, మంజుల, ధనలక్ష్మి మరియు స్థానికులు పాల్గొన్నారు.

# వడదెబ్బతో వృద్ధుడి మృతి.. దేవునిగూడెంలో విషాదం

**ఖానాపూర్ ఆర్సి మన దునియా, మే 30:**



మంచిర్యాల జిల్లా జన్నారం మండలం దేవునిగూడెం గ్రామంలో విషాదకర ఘటన చోటుచేసుకుంది. గ్రామానికి చెందిన కర్నె కిష్టయ్య వడదెబ్బకు గురై శనివారం సాయంత్రం మృతి చెందినట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.వేసవి తీవ్రత అధికంగా ఉండటంతో కిష్టయ్య అస్వస్థతకు గురయ్యారని, అనంతరం పరిస్థితి విషమించి మృతి చెందినట్లు తెలిసింది. ఆయన మృతితో కుటుంబ సభ్యులు శోకసంద్రంలో మునిగిపోయారు.కర్నె కిష్టయ్య మరణ వార్త తెలిసిన వెంటనే గ్రామస్తులు, బంధువులు ఆయన నివాసానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. గ్రామంలో విషాద ఛాయలు అలుముకోగా, స్థానికులు ఆయన మృతికి ప్రగాఢ సంతాపం వ్యక్తం చేశారు.ఇటీవల జిల్లాలో ఉష్ణోగ్రతలు అధికంగా నమోదవుతున్న నేపథ్యంలో ప్రజలు అవసరం లేకుండా ఎండలో తిరగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని వైద్య నిపుణులు సూచిస్తున్నారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నారులు తగిన జాగ్రత్తలు పాటించాలని పేర్కొంటున్నారు.కర్నె కిష్టయ్య ఆత్మకు శాంతి చేకూరాలని గ్రామస్తులు ప్రార్థిస్తూ, ఆయన కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలిపారు.

# ఎంక్రోచ్ మెంట్ కు ప్రజలు సహకరించాలి

**ట్రాఫిక్ అంతరాయంలేని పట్టణంగా తీర్చిదిద్దాం**

**మైనర్లకు వాహనాలు ఇస్తే చట్టరీత్యా నేరం**

**అక్రమ రవాణ పై దృష్టిసారించం**

**ట్రాఫిక్ అంతరాయం లేని పట్టణంగా తీర్చిదిద్దడమే మా లక్ష్యం: గద్వాల ట్రాఫిక్ సీఐ ఎం.విద్యాసాగర్**

**మన దునియా,గద్వాల:మే 30**




గద్వాల పట్టణాన్ని ఎలాంటి ట్రాఫిక్ ఇబ్బందులు లేని ఆదర్శవంతమైన నగరంగా తీర్చిదిద్దడానికి ప్రజలు, వ్యాపారులు పూర్తి స్థాయిలో సహకరించాలని గద్వాల ట్రాఫిక్ సీఐ ఎం.విద్యాసాగర్ శనివారం విలేకరుల సమావేశంలో వెల్లడించారు. పట్టణంలో ట్రాఫిక్ నియంత్రణ, రహదారి భద్రతపై ఆయన పలు కీలక సూచనలు చేశారు.

ఆక్రమణల తొలగింపునకు సహకరించాలి:

గద్వాల పట్టణంలో రోడ్ల పక్కన, ఫుట్‌పాత్‌లపై ఉన్న ఆక్రమణల వల్ల తీవ్ర ట్రాఫిక్ అంతరాయం కలుగుతోంది. గద్వాల మున్సిపల్ అధికారుల ఆధ్వర్యంలో చేపట్టిన రోడ్డుకు ఇరువైపుల అక్రమణలు తొలగించేందుకు వ్యాపారులు, ప్రజలు సహకరించాలని సూచించారు. 18 సంవత్సరాల లోపు ఉన్న మైనర్లకు వాహనాలు ఇవ్వడం చట్టరీత్యా నేరం అని, ట్రాఫిక్ నియమాలను ఉల్లంఘించి మైనర్లకు వాహనాలు ఇస్తే, వారి తల్లిదండ్రులపై చట్టప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

అక్రమ రవాణాపై ప్రత్యేక దృష్టి:

గద్వాల పరిసర ప్రాంతాల్లో జరిగే ఇసుక, మట్టి, అక్రమ, పీడిఎస్ బియ్యం అక్రమ రవాణా పైనా ట్రాఫిక్ పోలీసులు ప్రత్యేక నిఘా ఉంచారని, నిబంధనలు మీరి అక్రమ రవాణాకు పాల్పడే వారిపై కేసులు నమోదు చేసి, వాహనాలను సీజ్ చేస్తామని హెచ్చరించారు. పట్టణ ప్రజల భద్రత, ప్రయాణ సౌకర్యం దృష్ట్యా ప్రతి ఒక్కరూ ట్రాఫిక్ నిబంధనలను పాటించి, సహకరించాలని ట్రాఫిక్ సీఐ ఎం.విద్యాసాగర్ తెలిపారు.

# సిఐటియు ఆవిర్భావ దినోత్సవం ఘనంగా నిర్వహణ





**ఖానాపూర్ ఆర్సి మన దునియా,మే;30.**

మంచిర్యాల జిల్లా జన్నారం మండల కేంద్రంలోని ఎఫ్‌సీఐ గోదాంలో సిఐటియు (సెంటర్ ఆఫ్ ఇండియన్ ట్రేడ్ యూనియన్స్) ఆవిర్భావ దినోత్సవాన్ని హమాలీ కార్మికులు ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా సిఐటియు మండల కార్యదర్శి కామ్రేడ్ అంబటి లక్ష్మణ్ సిఐటియు జెండాను ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ, దేశవ్యాప్తంగా కార్మికుల హక్కుల పరిరక్షణ, శ్రామిక వర్గాల సంక్షేమం, సామాజిక భద్రత కోసం సిఐటియు ఎన్నో పోరాటాలు నిర్వహించిందని తెలిపారు. కార్మికుల ఐక్యత, సంఘటిత శక్తితోనే హక్కులు సాధించగలమని పేర్కొన్నారు.ప్రస్తుత పరిస్థితుల్లో కార్మికుల సమస్యల పరిష్కారం కోసం మరింత సంఘటితంగా పనిచేయాల్సిన అవసరం ఉందని, సిఐటియు ఎల్లప్పుడూ కార్మికుల పక్షాన నిలిచి వారి సంక్షేమం కోసం పోరాడుతూనే ఉంటుందని అన్నారు. సిఐటియు ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా సంస్థ చేసిన సేవలను స్మరించుకుంటూ కార్మికులు తమ ఐక్యతను చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో సిఐటియు సీనియర్ నాయకులు కూకటికారు బుచ్చయ్య, ఎఫ్‌సీఐ హమాలీ కార్మికులు మరియు ఇతర కార్మిక సంఘాల ప్రతినిధులు పాల్గొన్నారు. కార్యక్రమం ఉత్సాహభరిత వాతావరణంలో జరిగింది.

# తల్లిని కోల్పోయిన చిన్నారికి అండగా గల్ఫ్ స్వచ్ఛంద సేవా ఫౌండేషన్ ధర్మారం

**ఖానాపూర్ ఆర్సి మన దునియా,మే 30:**

మంచిర్యాల జిల్లా జన్నారం మండలం ధర్మారం గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన నెమలికొండ ప్రమీల కుమార్తె భవిష్యత్తుకు భరోసా కల్పించేందుకు గల్ఫ్ స్వచ్ఛంద సేవా ఫౌండేషన్–ధర్మారం సభ్యులు మానవతా దృక్పథంతో ముందుకు వచ్చారు.ప్రమీల మృతితో తల్లిని కోల్పోయిన చిన్నారి జీవితానికి అండగా నిలవాలనే ఉద్దేశంతో గల్ఫ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో గ్రామస్థులు, గల్ఫ్ సభ్యులు, యువకులు, ఉద్యోగులు, పెద్దలు మరియు దాతల సహకారంతో విరాళాల సేకరణ చేపట్టారు. సమాజంలోని వివిధ వర్గాల ప్రజలు సేవాభావంతో స్పందించి తమ వంతు సహాయాన్ని అందించారు.సేకరించిన నిధులతో చిన్నారి భవిష్యత్తు కోసం కేంద్ర ప్రభుత్వ సుకన్య సమృద్ధి యోజన పథకంలో ఆమె పేరుపై రూ.29,000 డిపాజిట్ చేయాలని నిర్ణయించారు. ఈ మేరకు కమిటీ సభ్యులు, గ్రామ పెద్దలు మరియు కుటుంబ సభ్యుల సమక్షంలో ఆర్థిక సహాయాన్ని కుటుంబానికి అందజేశారు.ఈ సందర్భంగా గల్ఫ్ స్వచ్ఛంద సేవా ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ, చిన్నారి విద్యాభ్యాసం, భవిష్యత్తు అభివృద్ధికి సమాజం అండగా నిలవాల్సిన అవసరం ఉందన్నారు. కష్టకాలంలో కుటుంబానికి తోడుగా నిలిచిన ప్రతి దాతకు వారు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గల్ఫ్ అసోసియేషన్ వ్యవస్థాపకులు మగ్గిడి తిరుపతి, కట్కూరి లచ్చన్న, గుమ్ముల లింగేశ్వర్, చిట్యాల శేఖర్, తడ్కపెల్లి తిరుపతి, చిట్యాల శ్రీనివాస్, తడ్కపెల్లి రాములు, అసది గంగాధర్ తదితరులు, గ్రామ పెద్దలు, దాతలు మరియు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.తల్లిని కోల్పోయిన చిన్నారి భవిష్యత్తు కోసం సమాజం కలిసి చేసిన ఈ సహాయం పలువురికి ఆదర్శంగా నిలిచింది.



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం



# సింగరేణి సంస్థలో ఘనంగా పదవీ విరమణ వేడుకలు

**మన దునియా, మే 30,మంచిర్యాల**

మందమర్రి ఏరియాలో సుదీర్ఘకాలం సేవలందించి శనివారం (30.05.2025) పదవీ విరమణ పొందిన డిప్యూటీ ఎస్.ఎస్.ఓ (సర్వే) శ్రీ ఎ. ప్రసాద్ రావు, అసిస్టెంట్ సూపరింటెండెంట్ (స్పెషల్ గ్రేడ్) శ్రీమతి ఎం.ఎస్. అనంత లక్ష్మి పదవీ విరమణ మహోత్సవం మందమర్రిలోని 'ఇల్లందు క్లబ్'లో అత్యంత ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మందమర్రి ఏరియా జనరల్ మేనేజర్ (జి.ఎం) శ్రీ ఎన్. రాధాకృష్ణ హాజరై, పదవీ విరమణ చేసిన ఉద్యోగులను శాలువాలు, పూలమాలలతో ఘనంగా సత్కరించారు. సంస్థకు వారు చేసిన అమూల్యమైన సేవలను ఈ సందర్భంగా కొనియాడారు. వారి శేష జీవితం ఆరోగ్యంగా, సంతోషంగా సాగాలని జీఎం ఆకాంక్షించారు.ఈ వేడుకలో ఎస్ వో టూ జీఎం జి.ఎల్. ప్రసాద్, డిప్యూటీ జనరల్ మేనేజర్ (పర్సనల్) సి ఎచ్.అశోక్, జీఎం కార్యాలయ సిబ్బంది ఉద్యోగుల కుటుంబ సభ్యులు పెద్ద సంఖ్యలో



పాల్గొన్నారు. కార్యక్రమం అనంతరం సహోద్యోగులు పదవీ విరమణ పొందిన వారికి ఘన వీడ్కోలు పలికారు.

# జిల్లాలో ఫిష్ మార్కెట్, ఫిషరీ యూనిట్లు ఏర్పాటు చేయాలి

**తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా యువజన అధ్యక్షుడు గరిగే సుమన్ ముదిరాజ్**

**మన దునియా, మందమర్రి మే 30, మంచిర్యాల**

జిల్లాలో అధిక సంఖ్యలో ఉన్న ముదిరాజు ల జీవనోపాధి కొరకు జిల్లా కేంద్రమైన మంచిర్యాల పట్టణంతో పాటు మందమర్రిలో ఫిష్ మార్కెట్ తోపాటు ఫిషరీ యూనిట్లు ఏర్పాటు చేయాలని తెలంగాణ ముదిరాజ్ మహాసభ జిల్లా యువజన అధ్యక్షుడు గరిగే సుమన్ కోరారు. గురువారం హైదరాబాద్ లో రాష్ట్ర పశుసంవర్ధక, పాడి అభివృద్ధి, మత్స్యశాఖలు, క్రీడలు, యువజన సేవలు శాఖ మంత్రి వాకిటి శ్రీహరిని మర్యాదపూర్వకంగా కలిసి, పలు సమస్యలపై ఆయనకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సుమన్ మాట్లాడుతూ, జిల్లాలో నివసిస్తున్న ముదిరాజ్ లు తమ జీవనోపాధి కొరకు కులవృత్తి అయిన చేపల పట్టి, వాటిని అమ్మి, వారి కుటుంబాలను పోషించుకుంటున్నారని, జిల్లాలో చాలా కుటుంబాలు చేపల వృత్తి మీదనే జీవిస్తున్నాయని తెలిపారు. జిల్లాలో సరైన మార్కెట్ సౌకర్యం లేకపోవడంతో దీనిపైన జీవిస్తున్న ముదిరాజ్ కుటుంబాలు చాలా ఇబ్బందులు ఎదుర్కొంటూ ఆర్థికంగా నష్టపోతున్నారన్నారు. ముదిరాజ్ ల ఆర్థిక స్వలంబన, అభివృద్ధి కొరకు మంచిర్యాల, మందమర్రి ప్రాంతాలలో ఫిష్ మార్కెట్లు ఏర్పాటు చేయడంతో పాటు దానికి కావలసిన స్థలం, నిధులు, ఇతర సౌకర్యాలు కల్పించాలని కోరారు. అదేవిధంగా ఫిషర్ యూనిట్లను సైతం మంజూరు చేయాలన్నారు.



# రాజస్థాన్ లో ఇసుక తుఫాన్ బీభత్సం!

**మన దునియా,హైదరాబాద్:మే 30**

ఉత్తరప్రదేశ్ లో అకస్మాత్తుగా తుఫాన్ బీభత్సం సృష్టించింది దీంతో 127 మంది పైగా ప్రాణాలు కోల్పో యారు. నిమిషాల వ్యవధిలో పెద్ద ఎత్తున భారీ నష్టం కలిగింది, ఆ విషాద సంఘటన మరువకముందే, రాజ స్థాన్ లో శనివారం పట్టపగలు ఇసుక తుఫాన్ బీభత్సం సృష్టించింది,థార్ ఎడారి నుంచి వీచిన బలమైన భారీ ఈదురుగాలులకు ఆకాశమంత ఇసుక రేణువులు కమ్ముకొని పగలే చీకట్లు ముసు రుకోవడంతో ఇళ్లలోకి ఇసుక వచ్చి ప్రజలకు కంటి చూపు కనిపిం చక అల్లాడిపోయారు. పశ్చిమ రాజస్థాన్ లోని చురూ,బీఖనీర్, హనుమాన్ ఘడ్, గంగానగర్, జిల్లాలపై ఈ తుఫాన్ ప్రభావం తీవ్రంగా ఉంది,చురూ, పరిసర ప్రాంతాల్లో గంటకు 60 నుంచి 70 కిలోమీటర్ల వేగంతో భీకరమైన ఈదురు గాలులు వీచాయి. భారీ ఎత్తున లేచిన ఇసుక మేఘాలు సమీపంలోని ప్రాంతాలన్నిటిని చుట్టేసిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి.తీవ్రమైన ఇసుక తుపాను ముగిసిన వెంటనే వాతావరణం చల్లబడింది. పలు జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షం కురిసింది. ఎండ వేడిమితో అల్లా డుతున్న ప్రజలకు ఈ వర్షం తాత్కాలిక ఉప శమనం కలిగించినప్ప టికీ, అంతకుముందు సంభవించిన ఇసుక తుపాను సృష్టించిన బీభత్సం వారిని



తీవ్ర ఇబ్బందులకు గురిచేసింది. అంతకుముందు శుక్రవారం కూడా రాజధాని జైపూర్‌లో ఇలాంటి భీకర వాతా వరణమే కనిపించింది. నిన్న ధోల్‌పూర్ జిల్లాలో అత్యధికంగా 5.8 సెంటీమీటర్లవర్షపాతం నమోదైంది. రాష్ట్రంలో మారుతున్న ఈ వాతా వరణ పరిస్థితులను భారత వాతావరణ శాఖ నిరంతరం పర్య వేక్షిస్తోంది. జైపూర్ లోని వాతావరణ కేంద్రం తెలిపిన వివరాల ప్రకారం.. రాజస్థాన్‌లో ఈ తర హా ఇసుక తుఫాను లు, ఈదురు గాలుల తో కూడిన వాతావర ణం మరో నాలుగైదు రోజుల పాటు కొనసాగే అవకాశం ఉంది. కాబట్టి ప్రజలు అప్రమత్తంగా ఉండా లని అధికారులు సూచించారు.

## గ్రీన్‌ఫీల్డ్ హైవేపై విషాదం.. కానిస్టేబుల్ మృతి, భార్యా పిల్లలకు గాయాలు

**మన దునియా,ఖమ్మం జిల్లా,మే 30**

ఖమ్మం జిల్లా తల్లాడ మండల పరిధిలోని రామానుజవరం గ్రామ సమీపంలోని గ్రీన్‌ఫీల్డ్ హైవేపై శనివారం ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. అన్నవరం నుంచి హైదరాబాద్‌కు వెళ్తున్న కారు అదుపుతప్పి రహదారి ఎడమవైపు ఉన్న రేకు బారికేడును ఢీకొట్టింది. అనంతరం కారు పల్టీలు కొట్టి హైవేపై ఎగిరిపడింది.ఈ ప్రమాదంలో కారును నడుపుతున్న స్వర్ణకంటి జస్వంత్ (36) అలియాస్ అశోక్, హైదరాబాద్ నివాసి, అక్కడికక్కడే మృతి చెందినట్లు సమాచారం. మృతుడు బొల్లారం పోలీస్ స్టేషన్‌లో 2021 బ్యాచ్ కానిస్టేబుల్‌గా విధులు నిర్వహిస్తున్నట్లు తెలిసింది.ప్రమాదంలో జస్వంత్ భార్య జ్యోతి కిరణ్ మౌనిక కాలు విరగగా, కుమార్తె మాన్య (6) కాలుకు గాయాలయ్యాయి. కుమారుడు కళ్యాణ్ రామ్ (4) ప్రమాదం నుంచి సురక్షితంగా బయటపడ్డాడు.కుటుంబ సభ్యులు అన్నవరం దేవస్థానం దర్శించుకుని



హైదరాబాద్‌కు తిరుగు ప్రయాణంలో ఉండగా ఈ ప్రమాదం జరిగినట్లు సమాచారం. మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రి మార్చురీకి తరలించారు. గాయపడిన భార్య, పిల్లలను చికిత్స కోసం ఆసుపత్రికి తరలించారు.ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## డైట్‌సెట్ ఫలితాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల జన్నారం విద్యార్థుల ప్రతిభ

**ఖానాపూర్ ఆర్సి మన దునియా, మే 30:**

ఈరోజు విడుదలైన డైట్‌సెట్ ఫలితాల్లో ప్రభుత్వ జూనియర్ కళాశాల, జన్నారం విద్యార్థులు ఉత్తమ ప్రతిభ కనబరిచి కళాశాలకు మంచి గుర్తింపు తీసుకువచ్చారు. ద్వితీయ సంవత్సరం చదువుతున్న విద్యార్థులు తమ కృషి, పట్టుదలతో రాష్ట్ర స్థాయిలో మంచి ర్యాంకులు సాధించి కళాశాల ఖ్యాతిని మరింత పెంచారు.



డైట్‌సెట్ ఫలితాల్లో ర్యాంకులు సాధించిన విద్యార్థులు:

జంగ అక్షర -- 50 మార్కులు, ర్యాంకు 2943

పోతు రక్షిత -- 48 మార్కులు, ర్యాంకు 3614

జెల్ల హారిక -- 44 మార్కులు, ర్యాంకు 5871

గూడ చందన -- 42 మార్కులు, ర్యాంకు 7012

జాడి హారిక -- 39 మార్కులు, ర్యాంకు 8804

ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ ఎం. విజిత్ కుమార్ మాట్లాడుతూ, విద్యార్థుల విజయానికి వారి నిరంతర శ్రమతో పాటు అధ్యాపకుల అంకితభావమే ప్రధాన కారణమని తెలిపారు. భవిష్యత్తులో కూడా విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు.విద్యార్థుల విజయంపై అధ్యాపక బృందం సభ్యులు జి. బాపూరావు, ఎం. సాయి కుమార్, ఎం. రవీందర్, ఎన్. నాగేశ్వరరావు, సి.హెచ్. మోహన్, సి.హెచ్. శశికళ, అల్లం దేవేందర్, దుర్గం స్వరూప, బర్ల కరుణాకర్, మైస కుమారస్వామి, శివరాం తదితరులు హర్షం వ్యక్తం చేస్తూ విద్యార్థులను అభినందించారు.డైట్‌సెట్‌లో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు తల్లిదండ్రులు, అధ్యాపకులు మరియు స్థానిక ప్రజాప్రతినిధులు శుభాకాంక్షలు తెలియజేశారు. ప్రభుత్వ జూనియర్ కళాశాల జన్నారం విద్యార్థులు విద్యారంగంలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

## కవ్వాల్ క్లస్టర్ రైతులు, ప్రజాప్రతినిధులు, మీడియా మిత్రులకు కృతజ్ఞతలు తెలిపిన ఏఈవో సయ్యద్ అక్రముల్ల

**ఖానాపూర్ ఆర్సి మన దునియా ,మే;30.**

మంచిర్యాల జిల్లా జన్నారం మండలంలోని కవ్వాల్ క్లస్టర్ వ్యవసాయ విస్తరణ అధికారిగా గత తొమ్మిది సంవత్సరాలుగా విశిష్ట సేవలందించిన సయ్యద్ అక్రముల్ల గారు, సాధారణ బదిలీలలో భాగంగా సింగరాయిపేట క్లస్టర్‌కు బదిలీ అయిన సందర్భంగా కవ్వాల్ క్లస్టర్ రైతులు, ప్రజాప్రతినిధులు, సహోద్యోగులు మరియు మీడియా మిత్రులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, కవ్వాల్ క్లస్టర్‌లో పనిచేసిన కాలం తన ఉద్యోగ జీవితంలో అత్యంత సంతృప్తికరమైనదిగా, మరపురానిదిగా నిలిచిందన్నారు. రైతులు తనపై ఉంచిన విశ్వాసం, ప్రజాప్రతినిధులు అందించిన సహకారం, మీడియా మిత్రులు వ్యవసాయ కార్యక్రమాలకు కల్పించిన ప్రచారం తన విధుల నిర్వహణలో ఎంతో తోడ్పడిందని పేర్కొన్నారు.వ్యవసాయ శాఖ చేపట్టిన పలు అభివృద్ధి కార్యక్రమాలు, ప్రభుత్వ పథకాలను రైతులకు చేరవేయడంలో అందరి సహకారం కీలక పాత్ర పోషించిందన్నారు. కవ్వాల్ ప్రాంతంలోని ఆయిల్ పామ్ తోటలు, పచ్చని వరి పొలాలు, పత్తి చేనులు, రైతులతో గడిపిన అనుభవాలు తన జ్ఞాపకాలలో చిరస్థాయిగా నిలిచిపోతాయని చెప్పారు.బదిలీ కారణంగా ఈ ప్రాంతాన్ని విడిచి వెళ్లాల్సి వస్తున్నప్పటికీ, కవ్వాల్ క్లస్టర్ ప్రజలతో ఏర్పడిన ఆత్మీయ అనుబంధం ఎప్పటికీ కొనసాగుతుందని అన్నారు. తన పదవీకాలంలో వ్యవసాయాభివృద్ధికి తోడ్పడిన రైతులు, ప్రజాప్రతినిధులు, సహోద్యోగులు మరియు మీడియా మిత్రులందరికీ ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు.భవిష్యత్తులో సింగరాయిపేట క్లస్టర్‌లో కూడా రైతుల సంక్షేమం, వ్యవసాయాభివృద్ధి కోసం అదే నిబద్ధత, అంకితభావంతో పనిచేస్తానని సయ్యద్ అక్రముల్ల తెలిపారు. రైతుల అభ్యున్నతి కోసం వ్యవసాయ శాఖ అందిస్తున్న సేవలను మరింత సమర్థవంతంగా అమలు చేసేందుకు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.



## వడదెబ్బతో పొనకల్ లో వ్యక్తి మృతి

**ఖానాపూర్ ఆర్సి మన దునియా ,మే;30.**

మంచిర్యాల జిల్లా జన్నారం మండలం, పొనకల్ గ్రామం: మండలంలో ఎండల తీవ్రత పెరుగుతున్న నేపథ్యంలో వడదెబ్బ ఒకరి ప్రాణాన్ని బలితీసుకుంది. పొనకల్ గ్రామానికి చెందిన సులువ భూమయ్య వడదెబ్బ కారణంగా ఆదివారం మృతి చెందడం గ్రామంలో విషాదాన్ని నింపింది.కుమారుడు సులువ జనార్ధన్ తెలిపిన వివరాల ప్రకారం, గత కొన్ని రోజులుగా మండుతున్న ఎండలు, అధిక ఉష్ణోగ్రతల ప్రభావంతో భూమయ్య తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. కుటుంబ సభ్యులు వెంటనే వైద్య చికిత్స అందిస్తూ మందులు వాడించినప్పటికీ ఆరోగ్యం మెరుగుపడలేదు. ఆదివారం ఉదయం ఒక్కసారిగా ఆయన పరిస్థితి విషమించడంతో తుదిశ్వాస విడిచారు.భూమయ్య మృతి పట్ల గ్రామస్థులు, ప్రజాప్రతినిధులు తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.ఈ సందర్భంగా స్థానిక నాయకులు ప్రజలకు పలు సూచనలు చేశారు. ఎండల తీవ్రత రోజురోజుకూ పెరుగుతున్నందున అత్యవసరమైతే తప్ప మధ్యాహ్న వేళల్లో బయటకు రావద్దని, తగినంత నీరు తాగుతూ శరీరాన్ని చల్లగా ఉంచుకోవాలని సూచించారు. ముఖ్యంగా వృద్ధులు, చిన్నారులు, అనారోగ్య సమస్యలు ఉన్నవారు మరింత అప్రమత్తంగా ఉండాలని పేర్కొన్నారు. వడదెబ్బ కారణంగా చోటుచేసుకున్న ఈ ఘటన మండల ప్రజలను కలచివేసింది.



మన దునియా

మన అక్షరం - మన ప్రపంచం

## తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షుడిగా ఆవుల రామారావు



తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర ఉద్యమ సమయంలో కీలక పాత్ర పోషించి, జైలు జీవితం అనుభవించిన ఆవుల రామారావుకు ఉద్యమకారుల ఫోరం లో కీలక బాధ్యతలు దక్కాయి . తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర ఉపాధ్యక్షులుగా ఆయన నియమితులయ్యారు. ఫోరం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ ఆదేశాల మేరకు ఈ నియామక పత్రాన్ని సూర్యాపేట జిల్లా అధ్యక్షులు గుండెపంగు రమేష్ చేతుల మీదుగా శుక్రవారం కోదాడ పబ్లిక్ క్లబ్ లో రామారావుకు అందజేశారు . ఈ సందర్భంగా గుండెపంగు రమేష్ మాట్లాడుతూ తెలంగాణ ఉద్యమంలో అమరులైన కుటుంబాలకు ఫోరం అండగా ఉంటుందన్నారు. ఉద్యమ సమయంలో జైలుకు వెళ్లిన వారికి మద్దతుగా నిలుస్తూ, ఉద్యమకారులందరినీ ఐక్యం చేసి వారి శ్రేయస్సు కొరకు పాటుపడాలని కోరారు. అనంతరం నూతన ఉపాధ్యక్షుడు ఆవుల రామారావు మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ బాధ్యతలు అప్పగించిన రాష్ట్ర నాయకత్వానికి కృతజ్ఞతలు తెలిపారు. ఉద్యమకారుల సమస్యల పరిష్కారానికి, అమరవీరుల కుటుంబాల సంక్షేమానికి నిరంతరం శ్రమిస్తానని హామీ ఇచ్చారు. ఈ సమావేశంలో తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర నాయకులు, తుపాకుల. భాస్కర్, రాష్ట్ర మైనారిటీ సెల్ కార్యదర్శి వీ.ఐ. మజహర్ నియోజకవర్గం నాయకులుకుక్కడపు. బాబు,ఏనుగుల ఏలేశ్వరావు, మట్టపల్లి. శ్రీనివాస్,తోటపల్లి. నాగరాజు,మునగాల మండల ఉద్యమకారుల ఫోరం అధ్యక్షులు పొలంపల్లి. వెంకటేశ్వర్లు, కోదాడ మండల అధ్యక్షులు కొల్లూరి. వెంకటేశ్వర్లు,అనంతగిరి మండల అధ్యక్షులు సైదులు నాయక్,కొత్త.శ్రీనివాస్,కుడుముల రాంబాబు, గుండెపంగు రవి, కుడుముల శివ, రజిని,తమలపాకుల. సైదులు తదితరులు పాల్గొన్నారు ..

## తాటి చెట్టుపై నుంచి పడి గీతా కార్మికుడు మృతి

**మన దునియా ప్రతినిధి కమలాపూర్**



కమలాపూర్ మండలంలో విషాదం చోటుచేసుకుంది. బాలసాని సాంబయ్య అనే గీతా కార్మికుడు తాటి చెట్టుపై కల్లు గీసి తీసే సమయంలో పని చేస్తుండగా ప్రమాదవశాత్తు కిందపడిపోయి మృతి చెందిన ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని నింపింది.సాంబయ్య కుటుంబానికి ఆయనే ప్రధాన ఆధారంగా ఉండేవారని గ్రామస్థులు తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు కూతుళ్లు, ఒక కుమారుడు ఉన్నారు. కుటుంబ పెద్దను కోల్పోవడంతో కుటుంబ సభ్యులు కన్నీరుమున్నీరుగా విలపిస్తున్నారు. ఈ ఘటనతో గ్రామంలో విషాద ఛాయలు అలుముకున్నాయి. సాంబయ్య మృతిపై స్థానిక ప్రజలు సంతాపం వ్యక్తం చేస్తూ, బాధిత కుటుంబానికి ప్రభుత్వం తక్షణ ఆర్థిక సహాయం అందించి ఆదుకోవాలని కోరుతున్నారు.

## ఓణీల ఫంక్షన్ కార్యక్రమంలో పాల్గొన్న వాజేడు మండల కాంగ్రెస్ నాయకులు

**మన దునియా, వాజేడు ,మే 30**



వెంకటాపురం మండలం వీరభద్రారం గ్రామంలోని మాంచర్ల నాగేశ్వరరావు దంపతుల కూతుర్ల ఓణీల ఫంక్షన్ కు హాజరైన నూగురు చర్ల మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ పూణెం రాంబాబుమరియు కాంగ్రెస్ పార్టీ ములుగు జిల్లా కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి దాసరి మురారి మరియు బట్ట నాగేంద్రబాబు మరియు తెలంగాణ భూమిపుత్ర ఆదివాసి సంక్షేమ సంఘం వ్యవస్థాపకులు పూణెం రామచంద్రావు కాంగ్రెస్ సీనియర్ నాయకులు జజ్జరి మల్లయ్య సురేందపు రమేష్ తదితరులు పాల్గొన్నారు

## వెంకటాపురం టు మియాపూర్ సూపర్ లగ్జరీ బష్ ప్రారంభం

**మన దునియా, వాజేడు ,మే 30**




హైదరాబాద్ నగరంలోని బి హెచ్ ఈ ఎల్ మియాపూర్ నుంచి ములుగు జిల్లా వెంకటాపురం వరకు టీఎస్ ఆర్టీసీ సూపర్ లగ్జరీ బస్సు శనివారం నుంచి ప్రారంభించింది ఈ బస్సు ప్రతిరోజు మియాపూర్ నుంచి తొమ్మిది గంటలకు బయలుదేరి ఉదయం ఆరు గంటల వరకు వెంకటాపురం చేరుకొనగా తిరుగు ప్రయాణంలో ఉదయం 11:00 నుండి మియాపూర్ బయలుదేరానున్నది మళ్లీ మియాపూర్ కు 6 గంటలకు చేరుకోనున్నది ఈ బస్సుకు టికెట్టు పెద్దలకు 700 పిల్లలకు 400 రూపాయలు చొప్పున టికెట్ ధర నిర్ణయించినట్లు బస్సు సిబ్బంది తెలిపారు ఇందులో రిజర్వేషన్ సౌకర్యం కల్పించినట్లు కూడా తెలిపారు హైదరాబాదు వెళ్లి ప్రయాణికులను ఉద్దేశించి ఈ బస్సు ప్రారంభించినట్టు ఆర్టీసీ అధికారులు తెలిపారు

# 9 లక్షల లంచం డిమాండ్.. ఏసీబీ వలలో సైబర్ క్రైమ్ ఇన్‌స్పెక్టర్!

**మన దునియా,హైదరాబాద్, మే 30**





తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరోలో పనిచేస్తున్న సైబర్ క్రైమ్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ బతుల మహేందర్ అవినీతి ఆరోపణలతో ఏసీబీ (అవినీతి నిరోధక శాఖ) వలలో చిక్కాడు. అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ రూ.9 లక్షల లంచం డిమాండ్ చేసిన కేసులో ఆయనను ఏసీబీ అధికారులు అరెస్టు చేశారు.ఏసీబీ విడుదల చేసిన ప్రెస్ నోట్ ప్రకారం, హైదరాబాద్‌లోని తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరోలో ఇన్‌స్పెక్టర్‌గా పనిచేస్తున్న బతుల మహేందర్ ఒక సైబర్ మోసం కేసులో ఫిర్యాదుదారుడి కుటుంబ సభ్యులు, స్నేహితులను కేసులో ఇరికించకుండా ఉండేందుకు అధికార అనుకూలత పేరుతో రూ.9 లక్షల లంచం డిమాండ్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి.ఈ క్రమంలో ఫిర్యాదుదారుడి నుంచి ఇప్పటికే రూ.5 లక్షలు నగదు రూపంలో తీసుకున్నట్లు ఏసీబీ పేర్కొంది. మిగిలిన రూ.4 లక్షల కోసం మరోసారి ఒత్తిడి తెచ్చి బెదిరింపులకు పాల్పడిన సమయంలో, 2026 మే 30న ఏసీబీ సెంట్రల్ ఇన్వెస్టిగేషన్ యూనిట్ (సీఐయూ) అధికారులు అతడిని కార్యాలయంలోనే అదుపులోకి తీసుకున్నారు.తదుపరి దర్యాప్తులో భాగంగా ఇన్‌స్పెక్టర్ నివాసంలో సోదాలు నిర్వహించగా, లెక్కల్లో చూపని రూ.13 లక్షల నగదు, బంగారు ఆభరణాలు, కొన్ని ఆస్తి పత్రాలు స్వాధీనం చేసుకున్నట్లు వెల్లడించారు. ఆస్తులపై మరింత విచారణ కొనసాగుతోందని అధికారులు తెలిపారు.అరెస్టు చేసిన ఇన్‌స్పెక్టర్‌ను నాంపల్లి ఏసీబీ ప్రత్యేక కోర్టులో హాజరుపరచనున్నట్లు సమాచారం. కేసు దర్యాప్తు కొనసాగుతోందని ఏసీబీ వెల్లడించింది.

# సెలబ్రిటీల మెరుపు మీ సొంతం.. గ్లోయింగ్ స్కిన్ కోసం కొన్ని చిట్కాలు

సెలబ్రిటీలలా మెరిసిపోయే చర్మ సౌందర్యం పొందాలని చాలామంది మహిళలు కోరుకుంటారు. అయితే అది కేవలం కొందరికే సాధ్యమని అనుకుంటే పొరపాటే. సరైన జాగ్రత్తలు, కాస్త సమయం కేటాయిస్తే ఎవరైనా సరే సహజమైన, ఆరోగ్యకరమైన గ్లోయింగ్ స్కిన్ పొందవచ్చని సౌందర్య నిపుణులు చెబుతున్నారు. డెర్మటాలజిస్టులు, మేకప్ ఆర్టిస్టులు మెరిసే చర్మం కోసం పాటించాల్సిన కొన్ని ముఖ్యమైన చిట్కాలను పంచుకున్నారు.ఆరోగ్యకరమైన చర్మం కోసం ఒక్కటే మంత్రం అంటూ ఏదీ లేదని నిపుణులు స్పష్టం చేస్తున్నారు. మంచి ఆహారం, తగినంత నిద్ర, ఒత్తిడిని తగ్గించుకోవడం, సరైన స్కిన్‌కేర్ రొటీన్ పాటించడం వంటివి చాలా అవసరం. ముఖ్యంగా కొన్ని అలవాట్లను దినచర్యలో భాగం చేసుకోవడం ద్వారా చర్మంలో స్పష్టమైన మార్పు చూడవచ్చని వారు వివరిస్తున్నారు.


**నిపుణులు సూచిస్తున్న కొన్ని ముఖ్యమైన చిట్కాలు:**

ఎస్పీఎఫ్ తప్పనిసరి: చర్మానికి 90% నష్టం సూర్యరశ్మి వల్లే కలుగుతుంది. అందుకే వాతావరణంతో సంబంధం లేకుండా ప్రతిరోజూ బ్రాడ్ స్పెక్ట్రమ్ ఎస్పీఎఫ్ (ఫ్రాఖీ) 50 ఉన్న సన్‌స్క్రీన్ వాడటం తప్పనిసరి. ఇంట్లో ఉన్నప్పుడు కూడా కిటికీల నుంచి వచ్చే యూవీఏ కిరణాల నుంచి ఇది రక్షణ కల్పిస్తుంది. అసలు ఎస్పీఎఫ్ (ఫ్రాఖీ) అంటే సన్ ప్రొటెక్షన్ ఫ్యాక్టర్. ఇది సూర్యుడి నుంచి వెలువడే హానికరమైన యూవీబీ కిరణాల నుంచి మన చర్మానికి ఎంత రక్షణ లభిస్తుందో సూచిస్తుంది. ఉదాహరణకు, ఎస్పీఎఫ్ 50 రాసుకుంటే, సాధారణం కంటే 50 రెట్లు ఎక్కువ సమయం చర్మం సురక్షితంగా ఉంటుందని అర్థం.తేమ (మాయిశ్చర్) కీలకం: చర్మం పొడిబారినట్లు అనిపిస్తే, హైల్యూరోనిక్ యాసిడ్ ఉన్న సీరమ్ లేదా మాయిశ్చరైజర్ వాడాలి. ఇది నీటిని ఆకర్షించి చర్మాన్ని లోపలి నుంచి తేమగా, కాంతివంతంగా మారుస్తుంది. ఆహారం, వ్యాయామం: ఆహారంలో యాంటీఆక్సిడెంట్లు అధికంగా ఉండే కూరగాయలు, పండ్లు చేర్చుకోవాలి. అలాగే, రోజూ చేసే వ్యాయామం రక్త ప్రసరణను మెరుగుపరిచి చర్మానికి సహజమైన నిగారింపును ఇస్తుంది. మద్యపానానికి దూరంగా ఉండటం వల్ల చర్మం డీహైడ్రేట్ కాకుండా ఉంటుంది. యాక్టివ్ ఇంగ్రీడియంట్స్: చర్మం నిస్తేజంగా, డల్‌గా కనిపిస్తే రెటినాల్ (విటమిన్ ఎ) వాడకం మేలు చేస్తుంది. ఇది కొత్త కణాల ఉత్పత్తిని ప్రోత్సహించి చర్మాన్ని తాజాగా మారుస్తుంది. అయితే, దీనిని నిపుణుల సలహా మేరకు తక్కువ మోతాదుతో ప్రారంభించాలి.ఈ చిట్కాలతో పాటు తగినంత నిద్ర, ఒత్తిడిని జయించడం వంటివి పాటిస్తే చర్మం సహజంగానే ఆరోగ్యంగా, కాంతివంతంగా మారుతుందని నిపుణులు భరోసా ఇస్తున్నారు.



# చీజ్ ఆరోగ్యానికి ఎంత మంచిదంటే..?

చీజ్ తో తయారు చేసే ఆహార పదార్థాలు ఎంతో రుచిగా ఉంటాయి. ఇంకా అలాగే చీజ్ కూడా మన ఆరోగ్యానికి ఎంతో మేలు చేస్తుంది. చీజ్ ను తగిన మోతాదులో తీసుకోవడం వల్ల మనం చాలా ఆరోగ్య ప్రయోజనాలను పొందవచ్చు. ఈ చీజ్ ను మితంగా తీసుకోవడం వల్ల కలిగే ఆరోగ్య ప్రయోజనాల గురించి ఇప్పుడు తెలుసుకుందాం. చీజ్ లో క్యాల్షియం చాలా ఎక్కువగా ఉంటుంది. ఇది ఎముకలను ధృడంగా ఇంకా ఆరోగ్యంగా ఉంచడంలో సహాయపడుతుంది. చీజ్ ను తీసుకోవడం వల్ల ఎముకలు గుల్లబారడం ఇంకా ఎముకల పగుళ్లు వంటి సమస్యలు రాకుండా ఉంటాయి.చీజ్ లో ప్రోటీన్ అనేది ఎక్కువగా ఉంటుంది. కండరాలను ఆరోగ్యంగా ఉంచడంలో, దేహ పుష్టికి ప్రోటీన్ అనేది ఎంతో సహాయపడుతుంది. అంతేకాకుండా చీజ్ లో విటమిన్ బి12, విటమిన్ ఎ, ఫాస్పరస్ ఇంకా జింక్ వంటి ఎన్నో పోషకాలు ఉన్నాయి. ఇవి సంపూర్ణ ఆరోగ్యాన్ని అందించడంలో, శరీరంలో రోగనిరోధక శక్తిని పెంచడంలో, చర్మాన్ని ఆరోగ్యంగా ఉంచడంలో ఇలా చాలా రకాలుగా సహాయపడతాయి. అలాగే బరువు తగ్గడంలో కూడా చీజ్ మనకు సహాయపడుతుంది. ఈ చీజ్ లో క్యాలరీలు, ప్రోటీన్, కొవ్వు పదార్థాలు ఎక్కువగా ఉన్నప్పటికి దీనిని కొద్ది మోతాదులో తీసుకోగానే కడుపు నిండిన భావన కలుగుతుంది.ఇంకా చీజ్ ను తీసుకోవడం వల్ల త్వరగా ఆకలి వేయకుండా ఉంటుంది. అందువల్ల మనం ఇతర ఆహారాలను తక్కువగా తీసుకుంటాము.ఇంకా అలాగే కొన్ని రకాల చీజ్ లు ప్రోబయాటిక్స్ ను ఎక్కువగా కలిగి ఉంటాయి. ఇవి పొట్ట ఆరోగ్యాన్ని మెరుగుపరచడంలో ఇంకా జీర్ణక్రియ సాఫీగా సాగేలా చేయడంలో దోహదపడతాయి. ఈ విధంగా చీజ్ మన ఆరోగ్యానికి చాలా మేలు చేస్తుందని దీనిని తగిన మోతాదులో తీసుకోవడం వల్ల మనం సంపూర్ణ ఆరోగ్యాన్ని సొంతం చేసుకోవచ్చని పోషకాహార నిపుణులు చెబుతున్నారు.కాబట్టి ఖచ్చితంగా చీజ్ ని తినండి. అనేక ఆరోగ్య ప్రయోజనాలని పొందండి.



మన దునియా
మన అక్షరం - మన ప్రపంచం



# వైభవ్ సూర్యవంశీ చిన్నపిల్లాడు.. అలా చూసి బాధగా అనిపించింది: అశ్విన్

**ఐపీఎల్ క్వాలిఫయర్‌లో 96 పరుగులతో ఒంటరి పోరాటం చేసిన వైభవ్**

**వైభవ్ చిన్నపిల్లాడైనా గెలుపు కోసమే ఆడతాడని కితాబు**

**వైభవ్‌కు ఇతర బ్యాటర్ల నుంచి సహకారం అందలేదని విమర్శ**

**రాజస్థాన్ జట్టు ఆటతీరుపై అసహనం వ్యక్తం చేసిన అశ్విన్**



ఐపీఎల్ 2026 క్వాలిఫయర్ 2లో రాజస్థాన్ రాయల్స్ ఓటమి పాలైన తర్వాత, ఆ జట్టు యువ సంచలనం వైభవ్ సూర్యవంశీ తీవ్ర నిరాశలో మునిగిపోయాడు. ఈ మ్యాచ్‌లో 96 పరుగులతో అద్భుతమైన ఇన్నింగ్స్ ఆడి జట్టు స్కోరును 200 పరుగులు దాటించినా, ఫలితం లేకపోయింది. గుజరాత్ టైటాన్స్ చేతిలో ఓటమితో టోర్నీ నుంచి నిష్క్రమించడంతో 15 ఏళ్ల వైభవ్ కంటతడి పెట్టాడు. అతడిని అలా చూసి తాను కూడా చాలా బాధపడ్డానని భారత సీనియర్ స్పిన్నర్ రవిచంద్రన్ అశ్విన్ అన్నారు.తన యూట్యూబ్ ఛానెల్‌లో మాట్లాడుతూ అశ్విన్ ఈ వ్యాఖ్యలు చేశారు. “మ్యాచ్ తర్వాత వైభవ్ ముఖం చూస్తే, అందులో తీవ్రమైన నిరాశ స్పష్టంగా కనిపించింది. అతను 15 ఏళ్ల చిన్న పిల్లాడు. కానీ అతని మనసులో ఎప్పుడూ జట్టును గెలిపించాలనే తపన ఉంటుంది” అని అశ్విన్ పేర్కొన్నారు.ఈ మ్యాచ్‌లో రాజస్థాన్ జట్టు ఆటతీరుపై అశ్విన్ అసహనం వ్యక్తం చేశారు. “నిజం చెప్పాలంటే, ఈ మ్యాచ్‌లో రాజస్థాన్ రాయల్స్ ఏ దశలోనూ పోటీలో ఉన్నట్లు అనిపించలేదు. యశస్వి జైస్వాల్, ధ్రువ్ జురెల్, రియాన్ పరాగ్ త్వరగా ఔటయ్యారు. వైభవ్‌కు రవీంద్ర జడేజా, ఫెరీరా మాత్రమే కాస్త అండగా నిలిచారు. దాసున్ శనక 9 బంతుల్లో 3 పరుగులు చేశాడు. వైభవ్‌కు ఎవరూ సరైన సహకారం అందించలేదు” అని విమర్శించారు.రాజస్థాన్ ఓటమికి, విజయానికి మధ్య వైభవ్ ఒక్కడే ఒంటరి యోధుడిలా నిలబడ్డాడని ప్రశంసించాడు. అతను చివరి వరకు అద్భుతంగా పోరాడాడని పేర్కొన్నాడు. కొన్ని ఓవర్ల పాటు అతనికి స్ట్రైక్ కూడా రాలేదని గుర్తు చేశాడు. “వైభవ్ సూర్యవంశీ ఒక అద్భుతం, అంతే” అంటూ అశ్విన్ ప్రశంసల వర్షం కురిపించారు.

# రోహిత్‌ను ఎంపిక చేసి.. జైస్వాల్‌కు అన్యాయం చేశారు: సంజయ్ మంజ్రేకర్

**ఆఫ్ఘన్ తో వన్డే సిరీస్‌కు భారత జట్టు ఎంపికపై వివాదం**

**యశస్వి జైస్వాల్‌ను తీసుకోకపోవడంపై మంజ్రేకర్ అసంతృప్తి**

**జైస్వాల్‌కు సెలక్టర్లు క్షమాపణ చెప్పాలని సంచలన వ్యాఖ్య**

**39 ఏళ్ల రోహిత్ ఎంపికపై తీవ్ర అభ్యంతరం**

**2027 ప్రపంచకప్‌ను దృష్టిలో పెట్టుకోవాలని సూచన**

ఆఫ్ఘనిస్థాన్‌తో జరగబోయే మూడు వన్డేల సిరీస్‌కు భారత జట్టు ఎంపికపై మాజీ క్రికెటర్, ప్రముఖ వ్యాఖ్యాత సంజయ్ మంజ్రేకర్ తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. యువ ఆటగాడు యశస్వి జైస్వాల్‌ను పక్కనపెట్టి, 39 ఏళ్ల రోహిత్ శర్మను ఎంపిక చేయడంపై ఆయన అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీని తప్పుబట్టారు. ఈ నిర్ణయం తీసుకున్నందుకు సెలక్టర్లు జైస్వాల్‌కు ఫోన్ చేసి క్షమాపణ చెప్పాలని సంచలన వ్యాఖ్యలు చేశారు.ఒక స్పోర్ట్స్ పాడ్‌కాస్ట్‌లో మంజ్రేకర్ మాట్లాడుతూ.. “చివరిగా ఆడిన వన్డేలో అజేయ శతకం (116) సాధించిన జైస్వాల్‌ను జట్టులోకి తీసుకోకపోవడంలో అర్థం లేదు. మరోవైపు, ఫిట్‌నెస్, ఫామ్ సమస్యలతో ఇబ్బంది పడుతున్న రోహిత్ శర్మకు చోటు కల్పించారు. దీని వెనుక ఉన్న తర్కం ఏంటో వివరించాలి. తప్పనిసరి పరిస్థితుల్లో రోహిత్‌ను ఎంపిక చేయాల్సి వస్తే, ముందుగా జైస్వాల్‌కు ఫోన్ చేసి క్షమాపణ చెప్పాలి. ఎందుకంటే అతను అత్యున్నత స్థాయిలో అద్భుతంగా రాణిస్తున్న యువ కెరటం” అని అన్నారు. 2027 ప్రపంచకప్‌ను దృష్టిలో ఉంచుకుని, జట్టు భవిష్యత్తు కోసం ఆలోచించాల్సిన అవసరం ఉందని మంజ్రేకర్ సూచించారు. యశస్వి జైస్వాల్, సాయి సుదర్శన్ వంటి యువ ఆటగాళ్లకు మరిన్ని అవకాశాలు ఇవ్వడం ద్వారా బలమైన జట్టును నిర్మించాలని అభిప్రాయపడ్డారు. మంజ్రేకర్ వ్యాఖ్యలు ప్రస్తుతం క్రికెట్ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.





# వినేశ్ ఫోగాట్‌కు తీవ్ర నిరాశ... ఆసియా క్రీడలకు అర్హత సాధించడంలో విఫలం



**ఆసియా క్రీడల సెలక్షన్ ట్రయల్స్‌లో వినేశ్ ఫోగాట్ ఓటమి**

**మహిళల 53 కేజీల విభాగం సెమీఫైనల్స్‌లో ఓటమితో నిష్క్రమణ**

**మీనాక్షి గోయత్ చేతిలో 4-6 తేడాతో ఓడిపోయిన వినేశ్**

**ట్రయల్స్‌కు ముందు బరిలోకి దిగడంపై నెలకొన్న ఉత్కంఠ**

భారత స్టార్ రెజ్లర్ వినేశ్ ఫోగాట్‌కు తీవ్ర నిరాశ ఎదురైంది. 2026 ఆసియా క్రీడలకు అర్హత సాధించాలన్న ఆమె కల చెదిరిపోయింది. శనివారం ఢిల్లీలోని ఇందిరా గాంధీ ఇండోర్ స్టేడియంలో జరిగిన సెలక్షన్ ట్రయల్స్‌లో వినేశ్ సెమీఫైనల్స్‌లోనే ఓటమి పాలైంది. మహిళల 53 కేజీల విభాగంలో జరిగిన హోరాహోరీ సెమీఫైనల్ పోరులో మీనాక్షి గోయత్ చేతిలో ఆమె 4-6 తేడాతో ఓడిపోయింది.ఈ ఓటమితో జపాన్‌లోని ఐచి-నగోయాలో జరగనున్న ఆసియా క్రీడలకు అర్హత సాధించే అవకాశాన్ని వినేశ్ కోల్పోయింది. గత 48 గంటలుగా నాటకీయ పరిణామాల మధ్య సాగిన ఆమె ప్రస్థానం చివరికి నిరాశతో ముగిసింది. సుప్రీంకోర్టు జోక్యంతో చివరి నిమిషంలో వినేశ్‌కు ఈ ట్రయల్స్‌లో పాల్గొనే అవకాశం దక్కింది. తొలుత ఆమెను 50 కేజీల విభాగంలో పోటీ చేయాలని డబ్ల్యూఎఫ్ఐ చెప్పగా, ఆమె వ్యతిరేకించింది. చివరికి డబ్ల్యూఎఫ్ఐ అధ్యక్షుడు సంజయ్ సింగ్ జోక్యంతో ఆమె కోరుకున్న 53 కేజీల విభాగంలోనే పోటీ చేసేందుకు అనుమతి లభించింది. ట్రయల్స్‌లో వినేశ్ అద్భుతంగానే ప్రారంభించింది. తొలి రౌండ్‌లో జ్యోతిపై 7-1 తేడాతో, ఉత్కంఠభరితంగా సాగిన క్వార్టర్ ఫైనల్‌లో నిషపై 7-6 తేడాతో గెలిచి సెమీస్‌కు దూసుకెళ్లింది. అయితే, కీలకమైన సెమీఫైనల్‌లో మీనాక్షి గోయత్ నుంచి గట్టి పోటీ ఎదురైంది. చివరి వరకు పోరాడినప్పటికీ వినేశ్‌కు ఓటమి తప్పలేదు. సుదీర్ఘ విరామం తర్వాత బరిలోకి దిగి, అనేక పరిపాలనాపరమైన అడ్డంకులను దాటి ట్రయల్స్‌కు వచ్చిన వినేశ్‌కు ఈ ఫలితం తీవ్ర నిరాశను మిగిల్చింది.

# ఏషియన్ గేమ్స్ రేసులో వైభవ్.. సూర్య, గిల్‌కు దక్కని చోటు!

ఆసియా క్రీడల్లో పతకమే లక్ష్యంగా భారత క్రికెట్ బోర్డు (బీసీసీఐ) భారీ వ్యూహాన్ని సిద్ధం చేసింది. జపాన్‌లోని ఐచీ-నగోయాలో జరగనున్న ఈ పోటీల కోసం 30 మందితో కూడిన ప్రాథమిక జాబితాను ఐఓఏకు సమర్పించింది. ఈ లిస్ట్‌లో యువ సంచలనం వైభవ్ సూర్యవంశీకి చోటు దక్కగా.. స్టార్ ప్లేయర్లు సూర్యకుమార్ యాదవ్, శుభ్‌మన్ గిల్‌ల పేర్లు లేకపోవడం హాట్ టాపిక్‌గా మారింది.

ఒకేసారి రెండు సిరీస్‌లు సెప్టెంబర్ 19 నుంచి అక్టోబర్ 4 వరకు ఆసియా క్రీడలు జరగనున్నాయి. అదే సమయంలో సెప్టెంబర్ 27 నుంచి వెస్టిండీస్‌తో భారత్ స్వదేశంలో వన్డే, టీ20 సిరీస్ ఆడాల్సి ఉంది. ఈ రెండు సిరీస్‌లు ఒకే సమయంలో వస్తుండటంతో బీసీసీఐ రెండు వేర్వేరు టీమ్‌లను బరిలోకి దించుతోంది. విండీస్ సిరీస్‌లో గిల్ వన్డే జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించే అవకాశం ఉండటం వల్లే అతణ్ని ఏషియన్ గేమ్స్ లిస్ట్‌లో చేర్చలేదని తెలుస్తోంది. సూర్యకుమార్‌పై వేటు? భారత టీ20 కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ పేరు ఈ లిస్ట్‌లో లేకపోవడం అందరినీ ఆశ్చర్యపరిచింది. అయితే 2028 ఒలింపిక్స్, తదుపరి టీ20 ప్రపంచకప్‌ను దృష్టిలో ఉంచుకుని సెలక్టర్లు యువ ఆటగాళ్లకు ప్రాధాన్యం ఇస్తున్నట్లు తెలుస్తోంది. సూర్య ఇకపై భవిష్యత్తు ప్రణాళికల్లో లేకపోవడం వల్లే ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. ఈ జట్టుకు శ్రేయస్ అయ్యర్, సంజూ శాంసన్ లేదా తిలక్ వర్మలలో ఒకరు కెప్టెన్‌గా వ్యవహరించే అవకాశం ఉంది. బుమ్రాకు చోటు ఈ ప్రాథమిక జాబితాలో స్టార్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రా పేరు ఉన్నప్పటికీ అతడు విండీస్ వన్డే సిరీస్‌కే ప్రాధాన్యం ఇవ్వనున్నాడు. గాయం నుంచి కోలుకుంటున్న హర్షిత్ రాణాతో పాటు ప్రసిద్ధ్ కృష్ణ, అర్ష్‌దీప్ సింగ్‌లకు చోటు దక్కింది. స్పిన్నర్లలో కుల్దీప్, అక్షర్, సుందర్, హర్ష్ దూబేలను ఎంపిక చేశారు. వీరిలో ఇద్దరు ఏషియన్ గేమ్స్‌కు వెళుతుండగా, మిగిలిన ఇద్దరు విండీస్ సిరీస్ ఆడనున్నారు. గతంలో పసిడి గెలిపించిన రుతురాజ్ గైక్వాడ్‌కు కూడా ఈ లిస్ట్‌లో చోటు దక్కింది.

30 మంది వీరే యశస్వి జైస్వాల్, అభిషేక్ శర్మ, వైభవ్ సూర్యవంశీ, ఇషాన్ కిషన్, సంజూ శాంసన్, శ్రేయస్ అయ్యర్, రిషబ్ పంత్, హార్దిక్ పాండ్యా, రింకూ సింగ్, తిలక్ వర్మ, జస్‌ప్రీత్ బుమ్రా, అక్షర్ పటేల్, అర్ష్‌దీప్ సింగ్, కుల్దీప్ యాదవ్, నితీశ్ కుమార్ రెడ్డి, ప్రసిద్ధ్ కృష్ణ, వరుణ్ చక్రవర్తి, అనుకుల్ రాయ్, ఆయుష్ బదోని, హర్ష్ దూబే, ధ్రువ్ జురెల్, ఖలీల్ అహ్మద్, రుతురాజ్ గైక్వాడ్, రవి బిష్ణోయ్, షాబాజ్ అహ్మద్, శివం దూబే, విప్రజ్ నిగమ్, హర్షిత్ రాణా, యశ్ ఠాకూర్, వాషింగ్టన్ సుందర్.



మన దునియా
RNI Number TTTTT/2023/85680
మన అక్షరం - మన ప్రపంచం

# 'సేవ్ ది టైగర్స్ 3' ట్రైలర్ విడుదల.. నవ్వుల సునామీ పక్కా!



తెలుగు ప్రేక్షకులను కడుపుబ్బా నవ్వించిన వెబ్ సిరీస్ 'సేవ్ ది టైగర్స్' మూడో సీజన్‌తో మళ్లీ వచ్చేస్తోంది. ఇప్పటికే రెండు సీజన్లు బ్లాక్‌బస్టర్ హిట్‌గా నిలిచి, భార్యాబాధితుల కథకు విశేష ఆదరణ తెచ్చిపెట్టాయి. తాజాగా, ఈ సిరీస్ మూడో సీజన్‌కు సంబంధించిన వినోదభరితమైన ట్రైలర్‌ను విడుదల చేశారు. జూన్ 19 నుంచి ఈ సిరీస్ డిస్నీప్లస్ హాట్‌స్టార్‌లో స్ట్రీమింగ్ కానుంది.ట్రైలర్ ఆద్యంతం నవ్వులు పూయించేలా ఉంది. "పెళ్లి గురించి మనకు చిన్నప్పటి నుంచి అబద్ధాలే చెప్పారు" అంటూ అభినవ్ గోమటం చెప్పే డైలాగ్‌తో ట్రైలర్ మొదలవుతుంది. పెళ్లిళ్లపై తమ గోడు వెళ్లబోసుకుంటున్న ముగ్గురు స్నేహితులు ఘంటా రవి (ప్రియదర్శి), రాహుల్ (అభినవ్ గోమటం), విక్రమ్ (చైతన్య కృష్ణ) సంభాషణలతో కథనం సరదాగా సాగుతుంది. "మ్యారేజెస్ ఆర్ మేడ్ ఇన్ హెవెన్ అన్న వాడు నాకు దొరికితేనా" అని విక్రమ్ అనగానే, స్వర్గంలో ఇంద్రుడి పాత్రలో వెన్నెల కిషోర్ ప్రత్యక్షమవడంతో కథ ఫాంటసీ మలుపు తీసుకుంటుంది.ఆ తర్వాత, ముగ్గురు స్నేహితుల జీవితాలు అనూహ్యంగా మారిపోతాయి. ఘంటా రవి ఎమ్మెల్యేగా, రాహుల్ గొప్ప రచయితగా, విక్రమ్ ఓ పెద్ద కంపెనీకి సీఈవోగా కనిపిస్తారు. ఇది నిజమా లేక మరో ప్రపంచంలో జరుగుతోందా అనే గందరగోళం ప్రేక్షకుల్లో ఆసక్తిని రేకెత్తిస్తోంది. ట్రైలర్‌ను బట్టి చూస్తే, ఈసారి ఫాంటసీ అంశాలను జోడించి వినోదాన్ని నెక్స్ట్ లెవెల్‌కు తీసుకెళ్లినట్టు స్పష్టమవుతోంది.ప్రియదర్శి, అభినవ్, చైతన్య కృష్ణతో పాటు పావని గంగిరెడ్డి, జోర్దార్ సుజాత, దేవియాని శర్మ తమ పాత్రలతో మరోసారి అలరించడానికి సిద్ధమయ్యారు. మహి వి. రాఘవ్, ప్రదీప్ అద్వైతం క్రియేటర్లుగా వ్యవహరిస్తున్న ఈ సిరీస్‌కు శ్రీరామ్ ఎరగం దర్శకత్వం వహించారు. ట్రైలర్ చూస్తే కామెడీకి మాత్రం లోటు ఉండదని భరోసా ఇస్తోంది.


## అందరికీ నచ్చాల్సిన పనిలేదు.. మా కష్టాన్ని గుర్తించండి: ఆన్‌లైన్ ట్రోల్స్‌పై చరణ్ కూల్ రియాక్షన్

సినిమాలు విడుదల కాకముందే నెగిటివ్ తీర్పులు ఇవ్వడంపై స్పందించిన చెర్రీ

నా నియంత్రణలో లేని విషయాలపై మాట్లాడనన్న రామ్ చరణ్

బుచ్చిబాబు సానా దర్శకత్వంలో చరణ్ నటించిన 'పెద్ది' జూన్ 4న విడుదల

సినిమాలు థియేటర్లలోకి రాకముందే సోషల్ మీడియాలో కొందరు వాటి భవిష్యత్తుపై తీర్పులు ఇచ్చేస్తున్న ట్రెండ్‌పై గ్లోబల్ స్టార్ రామ్ చరణ్ స్పందించారు. తన నియంత్రణలో లేని అభిప్రాయాల గురించి ఆలోచించే కన్నా, తన పనిపైనే దృష్టి పెడతానని ఆయన స్పష్టం చేశారు.ఓ సినిమాను చూడకుండానే దానిపై విపరీతమైన నెగిటివ్ ప్రచారం చేయడం గురించి ఐఏఎన్ఎస్‌తో మాట్లాడుతూ చరణ్ తన అభిప్రాయాన్ని పంచుకున్నారు. "దీనిపై నాకంటూ ప్రత్యేక అభిప్రాయం లేదు. మన నియంత్రణలో ఉన్నది మాత్రమే మనం చేయగలం. నాకు అర్థం కాని, అదుపు చేయలేని విషయాలపై నేను స్పందించను. నా పని నేను చేసుకోవాలి" అని చెర్రీ అన్నారు.రామ్ చరణ్ నటిస్తున్న 'పెద్ది' సినిమా విడుదల తేదీ రెండుసార్లు మారడంతో ఆన్‌లైన్‌లో దీనిపై విస్తృతమైన చర్చ జరిగింది. ఈ నేపథ్యంలోనే చరణ్ ఈ వ్యాఖ్యలు చేశారు. "మేం మా పని పట్ల నిజాయతీగా ఉన్నాం. చివరికి మేం సంతోషంగా ఉన్నాం. ప్రతి ఒక్కరికీ మా పని నచ్చాల్సిన అవసరం లేదు. కానీ, కనీసం మా శ్రమను గుర్తిస్తారని ఆశిస్తున్నా. వారికి అది నచ్చకపోయినా పర్వాలేదు" అని చరణ్ వివరించారు.బుచ్చిబాబు సానా దర్శకత్వం వహిస్తున్న 'పెద్ది' ఒక స్పోర్ట్స్ యాక్షన్ డ్రామా. ఇందులో రామ్ చరణ్ క్రికెట్, రెజ్లింగ్, స్ప్రింటింగ్ వంటి మూడు క్రీడల్లో రాణించే అథ్లెట్‌గా కనిపించనున్నారు. జాన్వీ కపూర్, శివ రాజ్‌కుమార్, జగపతి బాబు, బొమన్ ఇరానీ వంటి భారీ తారాగణం నటించిన ఈ చిత్రం జూన్ 4న ప్రేక్షకుల ముందుకు రానుంది. 'మగధీర'తో స్టార్‌డమ్ అందుకున్న చరణ్, 'రంగస్థలం'తో నటుడిగా ఉన్నత స్థాయికి చేరుకుని, 'ఆర్ఆర్ఆర్' చిత్రంతో ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందారు.






# సీఎం విజయ్ కుమారుడి సినిమా రిలీజ్ డేట్ వచ్చేసింది!

తమిళ నటుడు విజయ్ కుమారుడు జేసన్ సంజయ్ దర్శకత్వంలో వస్తున్న 'సిగ్మా'

ప్రపంచవ్యాప్తంగా జూలై 31న సినిమా విడుదల

సందీప్ కిషన్ హీరోగా చిత్రం... లైకా ప్రొడక్షన్స్ నిర్మాణం

తమిళ-తెలుగు భాషల్లో యాక్షన్ థ్రిల్లర్‌గా ఈ సినిమా తెరకెక్కుతున్న వైనం

ప్రస్తుతం వేగంగా పోస్ట్ ప్రొడక్షన్ పనులు

తమిళ స్టార్ హీరో, తమిళనాడు ముఖ్యమంత్రి థలపతి విజయ్ కుమారుడు జేసన్ సంజయ్ దర్శకుడిగా పరిచయమవుతున్న 'సిగ్మా' సినిమా విడుదల తేదీ ఖరారైంది. ఈ చిత్రాన్ని జూలై 31న ప్రపంచవ్యాప్తంగా థియేటర్లలో విడుదల చేయనున్నట్లు ప్రముఖ నిర్మాణ సంస్థ లైకా ప్రొడక్షన్స్ అధికారికంగా ప్రకటించింది.ఈ విషయాన్ని లైకా ప్రొడక్షన్స్ సోషల్ మీడియా ద్వారా వెల్లడించింది. "సిగ్మా జూలై 31న థియేటర్లలోకి వస్తోంది. ఈ అద్భుతమైన ప్రయాణానికి సిద్ధంగా ఉండండి" అని పోస్ట్ చేసింది. తెలుగు యంగ్ హీరో సందీప్ కిషన్ ఈ సినిమాలో కథానాయకుడిగా నటిస్తుండటం విశేషం. తమిళ, తెలుగు భాషల్లో ఏకకాలంలో ఈ చిత్రం రూపొందుతోంది. ఫరియా అబ్దుల్లా ఓ ముఖ్య పాత్రలో నటిస్తుండగా, తమన్ సంగీతం సమకూరుస్తున్నారు. యాక్షన్ అడ్వెంచర్ థ్రిల్లర్‌గా ఈ సినిమా ఉండబోతోందని సమాచారం 25 ఏళ్ల జేసన్ సంజయ్, కెనడా మరియు లండన్‌లలో ఫిల్మ్ మేకింగ్ కోర్సులు పూర్తి చేసిన తర్వాత దర్శకత్వం వైపు అడుగులు వేశారు. 2023 ఆగస్టులో ప్రకటించిన ఈ సినిమా షూటింగ్ 65 రోజుల్లో పూర్తయింది. గతేడాది డిసెంబర్‌లో విడుదలైన టీజర్‌కు మంచి స్పందన లభించింది. సుభాస్కరన్ నిర్మాతగా వ్యవహరిస్తున్న ఈ సినిమా ప్రస్తుతం పోస్ట్ ప్రొడక్షన్ పనులు శరవేగంగా జరుపుకుంటోంది. విజయ్ కుమారుడి తొలి సినిమా కావడంతో దీనిపై ప్రేక్షకుల్లో, ఇండస్ట్రీలో మంచి ఆసక్తి నెలకొంది.

EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY AAKULA SUDHAKAR, PUSHPALATHA PUBLICATIONS AND PRINTING, HNo: 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLA-BELLY MANDALAM, WARANGAL DIST - 506349, TELANGANA STATE, PUBLISHED PUSHPALATHA PUBLICATIONS HNo. 1-83, B.C.Colony, BOLLONIPALLY ARSHANPALLY, NALLABELLY MANDALAM, WARANGAL DIST- 506349.TELANGANA STATE,TITEL-code : RNI NUMBER ; TELTEL-2023/85680, Cell No: 9603969335, MANADUNIA 2022 @ gmail.com